సుఫల
www.aksharamtelugudaily.com
# అక్షరం
సామాన్యుడి అస్త్రం తెలుగు దినపత్రిక
అనుబంధ సంచిక
సోమవారం, 11 డిసెంబర్ 2023 పేజీలు : 10



## ప్రజల సంపదను దోపిడీ చేసిన
# గత ప్రభుత్వం



- జిల్లా అభివృద్ధికి ముగ్గురు మంత్రులం శక్తి వంచన లేకుండా కృషి చేస్తాం: డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లు
- కూనంనేని సాంబశివరావును గెలిపించిన ప్రజలకు అభినందనలు: మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి
- సాంబశివరావును గెలిపించుకోవడం వల్ల ప్రజలకు స్వేచ్ఛ వచ్చింది: మంత్రి తుమ్మల నాగేశ్వరరావు
- భద్రాద్రి రాముని దర్శించుకున్న డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క, మంత్రులు తుమ్మల నాగేశ్వరరావు, పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి

2లో..

భద్రాద్రి జిల్లా అభివృద్ధికి ముగ్గురు మంత్రులం శక్తి వంచన లేకుండా కృషి చేస్తామని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లు అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం లో డిప్యూటీ సీఎం గా పదవి బాధ్యతలు చేపట్టిన తర్వాత తొలిసారిగా భద్రాద్రి కొత్తగూడెం జిల్లాకు విచ్చేసిన ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క మల్లు, మంత్రులు తుమ్మల నాగేశ్వరరావు, పొంగులేటి శ్రీనివాస్ రెడ్డిలకు అడుగడుగున ప్రజలు భారీ గజ మాలలతో ఘనంగా స్వాగతం పలికారు. అనంతరం కొత్తగూడెం నియోజకవర్గం పాల్వంచ మండల కేంద్రంలోని సుగుణా గార్డెన్స్ లో శాసనసభ్యులు కూనంనేని సాంబశివరావు ఆధ్వర్యంలో డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లు, మంత్రులు తుమ్మల నాగేశ్వరావు, పొంగులేటి శ్రీనివాస్ రెడ్డిలకు అభినందన సత్కార కార్యక్రమం నిర్వహించారు. ముందుగా మంత్రులకు పట్టు శాలువా కప్పి, పుష్పగుచ్ఛం అందించి అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లు ,మంత్రులు పొంగులేటి శ్రీనివాసరెడ్డి ,తుమ్మల నాగేశ్వరరావు మాట్లాడుతూ ఎన్ని ఆర్థిక సవాళ్లు వచ్చినా అధిగమించి ప్రకటించిన ఆరు గ్యారెంటీలు ఖచ్చితంగా అమలు చేసి తీరుతామన్నారు. తమ ప్రభుత్వం ఇచ్చిన మాటను తప్పదని, ఎప్పుడు వెనక్కి తీసుకోలేదన్నారు. ఎన్నికల్లో ఇచ్చిన మాట ప్రకారం ఆరు గ్యారెంటీలు అమలు చేస్తుందని, ఇంటింటికి వెళ్లి ప్రజలకు చెప్పాలని కార్యకర్తలకు పిలుపునిచ్చారు. ప్రకటించిన ఆరు గ్యారెంటీల్లో ప్రభుత్వం ఏర్పడిన రెండు రోజుల్లోనే రెండు గ్యారెంటీలు అమలు చేసిందని కూడా ప్రజలకు వివరించాలని పిలుపునిచ్చారు.

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా
/పాల్వంచ/అక్షరం/ టౌన్ న్యూస్




# 6 గ్యారంటీలను అమలు చేస్తాం..




- కొత్తగూడెం లో మహాలక్ష్మి పథకం ప్రారంభోత్సవ కార్యక్రమానికి హాజరు కానీ మంత్రులు
- మహాలక్ష్మి పథకం చిరస్థాయిగా నిలుస్తుంది
- ప్రభుత్వం తొలి సంతకంలోనే మహిళలను గుర్తించడం అభినందనీయం
- కొత్తగూడెం బస్టాండులో ఉచిత బస్సు సౌకర్యం పథకాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు

2లో..

## సర్పంచ్‌ల చూపు
# అధికార పార్టీవైపు!

- పెండింగ్ బిల్లులు.. ఆందోళనలో సర్పంచులు
- మొదలుకానున్న పార్టీ ఫిరాయింపులు
- రిజర్వేషన్లతో అనుకూలంగా మల్చుకునేందుకు స్కెచ్

2లో..

**హనుమకొండ/భీమదేవరపల్లి/(అక్షరం న్యూస్):** తెలంగాణలో అసెంబ్లీ ఎన్నికల పర్వం ముగిసింది. ఇక గ్రామ పంచాయతీ ఎన్నికల ప్రక్రియ ప్రారంభం కానుంది. జనవరి లేదా ఫిబ్రవరిలో సర్పంచ్ ఎలక్షన్లు నిర్వహించనున్నట్లు రాష్ట్ర ఎన్నికల కమిషన్ తెలిపింది. ఇందుకు సంబంధించిన నోటిఫికేషన్ తొందరలోనే విడుదల కానున్న నేపథ్యంలో ఈ మేరకు సర్పంచ్, వార్డు మెంబర్ల రిజర్వేషన్లపై వివరాలను పంపించాలని జిల్లా అధికారులను స్టేట్ ఎలక్షన్ కమిషన్ కోరింది. సర్పంచ్, గ్రామ వార్డు మెంబర్ల రిజర్వేషన్లపై వివరాలను గ్రామ కార్యదర్శులు ఎలక్షన్ కమిషన్ కు పంపించారు. గ్రామ పంచాయతీల పదవీ కాలం ముగియడంతో ఎన్నికల కసరత్తు ప్రారంభించారు. ఈ నేపథ్యంలో భీమదేవరపల్లి మండలంలోని అన్ని గ్రామాల్లో ఎన్నికల సందడి షురువైంది. వచ్చే గ్రామ పంచాయతీ ఎన్నికల్లో ఏ పార్టీ నుంచి పోటీ చేస్తే మంచిదని నేతల్లో చర్చ మొదలైంది.

### అధికార పక్షమా..? ప్రతిపక్షమా..?

భీమదేవరపల్లి మండలంలో 22 గ్రామ పంచాయతీలుండగా, 208 కి పైగా వార్డుల న్నాయి. ప్రస్తుతం మెజారిటీ సర్పంచ్లు, వార్డు సభ్యులంతా బీఆర్ఎస్ పార్టీలోనే ఉన్నారు. కాగా రాష్ట్రం లోని గ్రామ పంచాయతీలకు 2019లో ఎన్నికలు జరిగాయి. వాటి పదవీ కాలం 2024 ఫిబ్రవరి 1వ తేదీతో ముగియనుంది. అయితే ప్రస్తుతం రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం కొలువు దీరింది. స్థానిక సంస్థల ఎన్నికల్లో రాష్ట్రంలో ఏ పార్టీ అధికారం లో ఉంటే.. ఆ పార్టీయే అత్యధిక స్థానాలు గెలుచుకుంటుంది. ఈ నేపథ్యంలో బీఆర్ఎస్ పార్టీలో ఉన్న సర్పంచ్ లు, వార్డు సభ్యులలో అంతర్మథనం మొదలైంది.

# "ప్రజల సంపదను దోపిడీ చేసిన గత ప్రభుత్వం"









మహాలక్ష్మి పథకంలో భాగంగా మహిళలకు ఉచితంగా ఆర్టీసీ బస్సు ప్రయాణ సౌకర్యాన్ని కల్పించే గ్యారంటీని నెరవేర్చామని, ఆరోగ్య తెలంగాణగా ఉండాలని ప్రతి ఇంటికి లబ్ధి చేకూర్చే విధంగా రాజీవ్ ఆరోగ్యశ్రీ సాయాన్ని 10 లక్షల రూపాయలకు పెంచుతూ రెండో గారంటీని అమలు చేశామన్నారు. మిగతా నాలుగు గ్యారెంటీలు కూడా 100 రోజుల లోపు అమలు చేస్తామన్నారు. తెలంగాణ ప్రజలు తమకు ఓట్లు వేసి ప్రజల ప్రభుత్వం తెచ్చుకున్నారని పేర్కొన్నారు. దశాబ్ద కాలం ఈ రాష్ట్రాన్ని పరిపాలించిన గత ప్రభుత్వం ప్రజల సంపదను దోపిడీ చేసిందని, ప్రజల సంపదను గత ప్రభుత్వ పెద్దలు లూటీ చేయడంతో సమస్యలు పరిష్కారం కాకపోవడంతో విసిగి వేసారి పోయిన ప్రజలు మార్పును కోరుకున్నారని పేర్కొన్నారు. ప్రజలు మార్పు కోరుకోవడం వల్లే ఖమ్మం జిల్లాలో ఉన్న పది అసెంబ్లీ స్థానాల్లో తొమ్మిది అసెంబ్లీ స్థానాల్లో తాము గెలిచామని ,ప్రజలు కోరుకున్న మార్పుకు అనుగుణంగా ప్రజల ఆశలు ఆకాంక్షలు నెరవేర్చే విధంగా ఉమ్మడి జిల్లా అభివృద్ధికి ముగ్గురు మంత్రులం శక్తి వంచన లేకుండా కృషి చేస్తామన్నారు. భద్రాద్రి కొత్తగూడెం జిల్లా తమ ప్రభుత్వ హాయాం లోనే బహుళార్థ సాధక ప్రాజెక్టులు, పరిశ్రమలు వచ్చి ఈ ప్రాంత అభివృద్ధి జరిగిందన్నారు. గిరిజనులు ఎక్కువగా ఉన్న

ఈ ప్రాంత అభివృద్ధి తమ ప్రభుత్వ హయాంలోనే జరిగిందని చెప్పారు. కొత్తగూడెం నియోజకవర్గం తమకు కంచుకోటని చెప్పారు. ఎన్నికల పొత్తులో భాగంగా కొత్తగూడెం నియోజకవర్గం మిత్రపక్ష అభ్యర్థిని నిలబెట్టడం జరిగింది.

గత ఎన్నికల్లో తమ పార్టీ నుంచి గెలుపొందిన ఎమ్మెల్యే పార్టీకి ద్రోహం చేసి బిఆర్ఎస్ పార్టీలో చేరడం వల్ల గెలిపించిన ప్రజలు తీవ్ర మానసిక క్షోభకు గురయ్యారన్నారు. పార్టీకి ద్రోహం చేసి వేరే పార్టీలోకి వెళ్లినందున ఓడించాలని కసితో పనిచేసి కూనంనేని సాంబశివరావు గెలిపించిన ప్రజలలకు అభినందనలు తెలిపారు. కొత్తగూడెం నియోజకవర్గ ఎమ్మెల్యే సాంబశివరావు చాలా మృదు స్వభావి, రాజకీయాలు చేయకుండా ప్రజాసేవ చేయాలని నిత్యం ఆలోచన చేసే ఎమ్మెల్యేని గెలిపించుకోవడం మీ అదృష్టమని, ఎమ్మెల్యే పదవిని అడ్డుపెట్టుకొని ప్రజలను పీడించాలనే మనస్తత్వం ఉన్న వ్యక్తి సాంబశివరావు కాదని ఒక సందర్భంలో కూనంనేని ని పొగిడారు. కొత్తగూడెంలో సాంబశివరావును గెలిపించుకోవడం వల్ల ప్రజలకు స్వేచ్ఛ వచ్చిందని చెప్పారు. ఈ అభినందన కార్యక్రమంలో ఇల్లందు శాసనసభ్యులు కోరం కనకయ్య, పినపాక శాసనసభ్యులు పాయం వెంకటేశ్వర్లు, సత్తుపల్లి శాసనసభ్యులు మట్టా రాగమయి, అశ్వరావుపేట శాసనసభ్యులు ఆదినారాయణ, వైరా శాసనసభ్యులు డా రాందాస్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.

### ప్రజలకు జవాబుదారీగా ప్రభుత్వం పనిచేస్తుంది...

భద్రాద్రి రాముని దర్శించుకునెందుకు భద్రాచలం చేరుకున్న డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క, మంత్రులు తుమ్మల నాగేశ్వరరావు, పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి. మంత్రులను భద్రాచలం ఐటిసి గెస్ట్ హౌస్ వద్ద జిల్లా కలెక్టర్ ప్రియాంక అల పుష్ప గుచ్ఛం అందించి ఘన స్వాగతం పలికారు. అనంతరం జిల్లా ఎస్పీ ఆధ్వర్యంలో పోలీసుల గౌరవ వందనం స్వీకరించారు. అనంతరం డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క, మంత్రులు తుమ్మల నాగేశ్వరరావు, పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి లకు పూర్ణకుంభంతో స్వాగతం పలికిన భద్రాద్రి దేవాలయం అర్చకులు. రామాలయం అంతరాలయంలో స్వామి వారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు చేసిన డిప్యూటీ సీఎం, మంత్రులు. లక్ష్మీ తాయారమ్మ ఆలయంలో మంత్రులకు వేద ఆశీర్వచనం చేసిన వేద పండితులు మంత్రులకు స్వామివారి చిత్రపటం ఇచ్చి ప్రసాదాన్ని అందజేసిన దేవాలయం కార్యనిర్వాహణ అధికారి రమాదేవి. దర్శన అనంతరం మీడియాతో మాట్లాడిన భట్టి విక్రమార్క తెలంగాణ ప్రజల ఇష్టాలు, కోరికలకు అనుగునంగా తమ ప్రభుత్వ పాలన ఉంటుందని చెప్పారు. భద్రాద్రి ఆలయం మతసామరస్యానికి ప్రతీకని చెప్పారు. రాములవారి పెళ్ళికి ముస్లిం రాజు తానిషా ప్రభువు ముత్యాల తలంబ్రాలు పంపి మతసామరస్యాన్ని కాపాడుతూ లౌకికవాదాన్ని పెంపొందించారన్నారు. తమ ప్రభుత్వం దేశంలో లౌకికవాదం ఎల్లప్పుడు విలసిల్లాలని కోరుకుంటుందని చెప్పారు. రాష్ట్రంలో నూతనంగా ఏర్పడిన తమ ప్రభుత్వం ప్రజల ప్రభుత్వం ప్రజా పాలన ప్రభుత్వమని చెప్పారు. ప్రజలకు జవాబుదారీగా ప్రభుత్వం పని చేస్తుందన్నారు. ప్రభుత్వం ప్రజల సమస్యల పరిష్కారానికి ఆరు గ్యారెంటీలను అమలు చేస్తుందని చెప్పారు. ఈ దేశాన్ని రాష్ట్రాన్ని సుభిక్షంగా ఉంచాలని రాముల వారిని వేడుకున్నామని చెప్పారు. జిల్లా సమగ్ర అభివృద్ధికి భద్రాద్రి దేవాలయం అభివృద్ధికి కృషి చేస్తామని చెప్పారు.



# దుమ్ము లేపిన ఖమ్మం మినిస్టర్స్ టూర్..

**ఖమ్మం జిల్లా /ఖమ్మం రూరల్ /అక్షరం న్యూస్ :** ఖమ్మం రూరల్ మండలంలోని వరంగల్ క్రాస్ రోడ్ లో కాంగ్రెస్, సిపిఐ పార్టీ ఆధ్వర్యంలో రెవిన్యూ, సమాచార, గృహ నిర్మాణ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క, వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు లకు ఆదివారం ఘన స్వాగతం లభించింది. మంత్రి హెూదాలో తొలిసారి ఇక్కడికి వచ్చిన ఆయనకు కాంగ్రెస్ ఎర్రజెండా రెపరెపలు నడుమ సిపిఐ కంట్రోల్ కమిషన్ చైర్మన్ మహమ్మద్ మౌలానా సిపిఐ



జిల్లాకు సహాయ కార్యదర్శి దండి సురేష్ పుష్పగుచ్చాన్ని అందజేసి శాలువాతో సత్కరించి శుభాకాంక్షలు తెలియజేశారు. అదేవిధంగా కాన్వాయ్ లో ఉన్న మరో మంత్రి తుమ్మల నాగేశ్వరరావుకు శుభాకాంక్షలు చెప్పారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు తంబూరి దయాకర్ రెడ్డి తమ్మినేని నవీన్ సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు అజ్మీర రామ్మూర్తి నాయక్ పగిళ్ల వీరభద్రం మండల కార్యదర్శి పుచ్చకాయల సుధాకర్ లింగ వెంకటనారాయణ దండి రంగారావు సర్పంచ్ బండి ఉపేందర్ పాల్గొన్నారు.

## 6 గ్యారంటీలను అమలు చేస్తాం..

**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా/ కొత్తగూడెం/ డిసెంబర్.10/ అక్షరం టౌన్ న్యూస్:**



తెలంగాణ రాష్ట్రంలో నూతనంగా ఏర్పాటైన కాంగ్రెస్ ప్రభుత్వం ప్రవేశపెట్టిన 6 గ్యార్టీలలో ఒకటైన మహాలక్ష్మి పథకం చరిత్రలో చిరస్థాయిగా నిలుస్తుందని కొత్తగూడెం శాసన సభ్యులు కూనంనేని సాంబశివరావు అన్నారు.




కొత్తగూడెం బస్టాండ్ లో ఏర్పాటు చేసిన మహాలక్ష్మి ప్రారంభోత్సవ కార్యక్రమానికి స్థానిక ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు మరియు మంత్రులుగా ప్రమాణ స్వీకారం చేసి తొలిసారిగా జిల్లా కు వస్తున్న ఉప ముఖ్యమంత్రి బట్టి విక్రమార్క ,మంత్రి తుమ్మల నాగేశ్వరరావు, మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి లు వస్తారని అన్ని ఏర్పాట్లు చేసి సుమారు మధ్యాహ్నం రెండు గంటల వరకు ఎదురుచూసి అనంతరం మంత్రులు సాయంత్రం పాల్వంచ పట్టణ సుగుణ గార్డెన్ లో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో నేరుగా పాల్గొంటారని పేర్కొనడంతో అక్కడకు చేరుకున్న ప్రజలు నిరాశకు గురయ్యారు. అనంతరం ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు బస్సుకు రిబ్బన్ కట్ చేసి ,జెండా ఊపి మహాలక్ష్మి పథకాన్ని కొత్తగూడెం బస్టాండులో మహిళలకు ఉచిత బస్సు సౌకర్యం పథకాన్ని ప్రారంభించి మహిళలకు శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్బంగా ఏర్పాటైన ప్రారంభసభలో కూనంనేని మాట్లాడుతూ ఇచ్చిన హామీలు అమలు చేయడం కేవలం కాంగ్రెస్ ప్రభుత్వానికే సంధ్యమవుతుందని అన్నారు. పగ్గాలు చేపట్టిన రోజే మహాలక్ష్మి పథకం అమలు చేయడం అభినందనీయమని, మహిళల కస్టాలు గుర్తించి ఈ పథకాన్ని అమలు చేస్తుండడాన్ని స్వాగతిస్తున్నామని అన్నారు. ఈ పథకంలో భాగమైన రూ.500కు వంట గ్యాస్ సిలిండర్ కొద్దిరోజుల్లోనే అమల్లోకి వస్తుందని అన్నారు. మహాలక్ష్మి పథకాని మహిళలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు ప్రతిపేదవాడి గడపకు చేరేవిందంగా చొరవతీసుకుంటామని స్పష్టం చేశారు. కార్యక్రమంలో జడ్పి చైర్మన్ కంచర్ల చంద్రశేఖర్, ఆర్డీవో శిరీష, కౌన్సిలర్ ధర్మరాజు, డిపో మేనేజర్ బాణాల వెంకటేశ్వర్లు, సునీత, కందుల భాస్కర్, వంగ వెంకట్, బొంకూరి పరమేష్, రత్నకుమారి, ధనలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

## సర్పంచ్‌ల చూపు అధికార పార్టీవైపు!

(మొదటి పేజీ తరువాయి)

బీఆర్ఎస్ పార్టీలోనే కొనసాగుదామా...? లేదా అధికార కాంగ్రెస్ పార్టీలోకి వెళ్లదామా..? అనే ఆలోచనలో పలువురు సర్పంచ్ లు మల్లగుల్లాలు పడుతున్నట్లు తెలుస్తోంది.

**బీఆర్ఎస్ పాలనలో వేధింపులే..!**

బీఆర్ఎస్ సర్కార్ హాయంలో సర్పంచ్ లు తీవ్ర ఇబ్బందులు పడ్డారు. ఉమ్మడి రాష్ట్రంలో గ్రామ పంచాయతీలకు నేరుగా వచ్చే నిధులివ్వకుండా రాష్ట్ర ఖజనాకు మళ్లీంచారు. గ్రామాల్లో చేసిన అభివృద్ధి పనులకు కూడా కాంట్రాక్టర్లకు బిల్లులు ఇవ్వలేదు. దీంతో రాష్ట్రంలోని పలువురు సర్పంచ్లు ఆర్థిక భారం భరించలేక ఆత్మహత్య కూడా చేసుకున్నారు. కేంద్రం నుంచి వచ్చే ఆర్థిక సంఘం నిధులు తప్ప, గ్రామాలకు కేసీఆర్ సర్కార్ నిధులు ఇవ్వకుండా వేధించిందని పలువురు సర్పంచ్ లు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. హుస్నాబాద్ నియోజకవర్గం నుండి గత రెండు పర్యాయాలు ఎమ్మెల్యేగా గెలిచిన సతీష్ కుమార్, స్థానిక బి.ఆర్.ఎస్ నాయకుల మాటలు విని సర్పంచ్ ల సమస్యలను పట్టించుకోలేదని పలువురి సర్పంచుల వాదన. రిజర్వేషన్ల పక్రియ కూడా అధికార పార్టీ చేతులోనే ఉంటుందని, అధికార పార్టీలో ఉన్న నేతలకు అనుకూలంగా రిజర్వేషన్లు కేటాయించుకునే వీలుంటుందని చర్చించుకుంటున్నారు. ప్రతి పక్ష పార్టీ సర్పంచ్ లు చేసిన అవినీతి, అక్రమాలపై విచారణ చేపట్టి దోషులుగా తేల్చే అవకాశం ఉంటుందని స్పష్టం అవుతుంది. కాగా భీమదేవరపల్లి మండలం నుండి ఇప్పటికే కొత్తకొండ గ్రామ సర్పంచ్ దూడల ప్రమీల, కొత్తపల్లి గ్రామ సర్పంచ్ పొన్నాల హేమలత, భీమదేవరపల్లి గ్రామ సర్పంచ్ సాతూరి స్వాతి కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఇంకా మండలంలోని 19 గ్రామాల సర్పంచులు వారి రాజకీయ భవిష్యత్తుపై ఆలోచనలో పడ్డట్టు తెలుస్తుంది. ఈ నేపథ్యంలో అధికార కాంగ్రెస్ గూటి కి చేరితే మేలని మండలంలోని పలువురు సర్పంచ్ లు కాంగ్రెస్ నాయకులతో టచ్ లోకి వెళ్తున్నట్లు తెలుస్తోంది.

## విజన్నయకు ఘన స్వాగతం పలికిన పెద్దపల్లి నియోజకవర్గ ప్రజలు



**పెద్దపల్లి టౌన్ డిసెంబర్ 10 అక్షరం న్యూస్:** తెలంగాణ రాష్ట్రంలో జరిగిన అసెంబ్లీ ఎన్నికలలో పెద్దపల్లి నియోజకవర్గంలో భారీ మెజారిటీతో విజయం సాధించిన శ్రీ. చింతకుంట విజయరమణ రావు గారు తెలంగాణ రాష్ట్ర శాసనసభలో పెద్దపల్లి శాసనసభ్యుడిగా ప్రమాణ స్వీకారం చేసి మొదటిసారిగా పెద్దపల్లికి విచ్చేసిన సందర్భంగా పెద్దపల్లి నియోజకవర్గంలోని అన్ని మండలాల మరియు గ్రామాల కాంగ్రెస్ పార్టీ నాయకులు మరియు గ్రామస్థులు విజయరమణ రావు గారికి ఘన స్వాగతం పలికి బైక్ ర్యాలీ చేపట్టారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ ప్రజా ప్రతినిదులు, నాయకులు, కార్యకర్తలు, అభిమానులు,మహిళలు, యువకులు మరియు తదితరులు పాల్గొన్నారు.

## హామీ ఇచ్చాం అమలు చేశాం ..



**పెద్దపల్లి ప్రతినిధి డిసెంబర్ 10 అక్షరం న్యూస్:** మహాలక్ష్మి పథకం కింద ఆర్టీసీ బస్సులో మహిళలకు ఉచిత ప్రయాణ సౌకర్యం కల్పించే 'మహిళలకు ఉచిత బస్సు ప్రయాణ' కార్యక్రమాన్ని నిన్న తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి గారు ప్రారంభించారు తదుపరి ఈరోజు పెద్దపల్లి నియోజకవర్గంలోని ఆర్టీసి బస్ స్టాండ్ ఆవరణలో పెద్దపల్లి శాసనసభ్యులు, టీపీసీసీ ఉపాధ్యక్షులు చింతకుంట విజయరమణ రావు గారు ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో పెద్దపల్లి రెవెన్యూ డివిజనల్ అధికారి శ్రీ. మధు మోహన్ గారు మరియు మహిళలు పాల్గొన్నారు.

## ఉద్యమకారుడికి నివాళులర్పించిన బిఆర్ఎస్ నాయకులు



**హనుమకొండ / డిసెంబర్ 10, అక్షరం న్యూస్:**

హనుమకొండలోని అదాలత్ లోని అమరవీరుల స్థూపం వద్ద ఉద్యమకారుడు తెలంగాణ ఉద్యమంలో అసువులు బాసిన మిడిదొడ్డి శ్రీధర్ పదవ వర్ధంతి సందర్భంగా వారి చిత్రపటానికి నివాళులర్పించిన బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు నాగుర్ల వెంకటేశ్వర్లు ,మర్రి యాదవ రెడ్డి.

# తప్పని సరిగా రక్షణతో విధులు నిర్వహించాలి

**- జి.డి.కె ఓ.సీ 5 ఉపరితల గనిని సందర్శించిన డైరెక్టర్ (పా అండ్ ఫైనాన్స్) ఎన్.బలరాం ఐ అర్.ఎస్.**



**గోదావరిఖని ప్రతినిధి/పెద్దపల్లి/డిసెంబర్ 10/అక్షరం న్యూస్:** ఆర్.జి 1 ఏరియా జి.డి.కె ఓ.సీ 5 ఉపరితల గనిని సింగరేణి డైరెక్టర్ (పా అండ్ ఫైనాన్స్) ఎన్. బలరాం ఐ.అర్.ఎస్ ఆదివారం సందర్శించి అక్కడ జరుగుతున్న పలు పనులను పరిశీలించారు. ఈ సందర్భంగా డైరెక్టర్ జీ.డి.కే 5 ఉపరితల గనికి సంబందించిన వ్యు పాయింట్ దగ్గర మ్యాప్ లను పరిశీలించి గ్యాలరీలలో పని స్థలలలో జరుగుతున్న పనిని పరిశీలించి భవిష్యత్ లో చేపట్టవలసిన ప్రణాళికల గురించి తగు సూచనలు సలహాలు ఇచ్చారు.బొగ్గు ఉత్పత్తి,ఉత్పాదకతకు,రవాణాకు సంబందించి వివరాలను అధికారులను అడిగి తెలుసుకున్నారు.జీ.డి.కే 5 ఉపరితల గని క్వారి పని ప్రదేశాలకు కోల్ బెంచ్ లు,ఫైర్ ఫైటింగ్ విధానం గురించి చర్చించారు.తప్పని సరిగా రక్షణ తో విధులు నిర్వహించాలని సూచించారు.జిడికే5 ఓసి నందు నిర్దేశిత గడువులోగా ఓబీ రిమూవింగ్,లక్ష్యాల సాధనలో బాగముగా వేగవంతముగా రక్షణతో కూడిన బొగ్గు రవాణ పూర్తిచేయాలని తెలిపారు. ఓసి.5 నందు దుమ్ము దూళి లేవకుండా స్పింక్లర్లతో నీటిని వెదజల్లాలని తెలిపారు.

ఈ కార్యక్రమంలో ఆర్.జి1ఏరియా జీ.ఎం చింతల శ్రీనివాస్,ప్రాజెక్ట్ ఆఫీసర్ కె. చంద్ర శేఖర్, ప్రాజెక్ట్ ఇంజనీరు ఎన్.వి రావు,మేనేజర్ అనిల్ గబాలే, సెక్యూరిటీ అధికారి వీరా రెడ్డి ఇతర అధికారులు పాల్గొన్నారు.

# మహాలక్ష్మి పథకం క్రింద ప్రతి మహిళకు ఆర్టిసి పల్లె వెలుగు, ఎక్స్ ప్రెస్ బస్సులలో ఉచిత ప్రయాణం



**- అదనపు కలెక్టర్ శ్యామ్ ప్రసాద్ లాల్లి**
**- చేయూత పథకం క్రింద రాజీవ్ ఆరోగ్యశ్రీ లబ్ది పరిమితి 10 లక్షల రూపాయలు**

**పెద్దపల్లి ప్రతినిధి , డిసెంబర్ -10: అక్షరం న్యూస్:** రాష్ట్ర ప్రభుత్వం మహాలక్ష్మి పథకం క్రింద ప్రతి మహిళకు ఆర్టిసిల్లె వెలుగు, ఎక్స్ ప్రెస్ బస్సులలో ఉచిత ప్రయాణ సౌకర్యం కల్పించడం జరిగిందని, ఇట్టి అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని అదనపు కలెక్టర్ శ్యామ్ ప్రసాద్ లాల్ తెలిపారు. ఆదివారం మంథని బస్ స్టాండ్ లో మహాలక్ష్మీ పథకం క్రింద మహిళలకు పల్లె వెలుగు, ఎక్స్ ప్రెస్ బస్ సర్వీసుల్లో కల్పించిన ఉచిత బస్సు ప్రయాణ సదుపాయాన్ని అదనపు కలెక్టర్ శ్యామ్ ప్రసాద్ లాల్ జెండా ఊపి ప్రారంభించారు.

మహాలక్ష్మి పథకం క్రింద మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం కల్పించాలని రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించిందని, రాష్ట్రంలో ఎక్కడి నుంచి ఎక్కడి వరకైనా మహిళలు, ట్రాన్స్ జెండర్ లు ఆర్టిసిలోని పల్లె వెలుగు, ఎక్స్ ప్రెస్ బస్సులలో ఉచితంగా ప్రయాణించవచ్చని, మహిళలు వారి దగ్గర ఉన్న ప్రభుత్వ గుర్తింపు కార్డు బస్సులో చూపించి ఉచిత ప్రయాణం చేయవచ్చని అన్నారు.(అంతకు ముందు అదనపు కలెక్టర్ మంథని ప్రభుత్వ మాతా, శిశు ఆసుపత్రిలో రాజీవ్ ఆరోగ్య శ్రీ కార్యక్రమం పోస్టర్ లను ఆవిష్కరించి మాట్లాడుతూ, పేదలందరికీ ఉచితంగా కార్పొరేట్ స్థాయి వైద్యం అందించాలనే లక్ష్యంతో తెలంగాణ ప్రభుత్వం చేయూత ద్వారా రాజీవ్ ఆరోగ్య శ్రీ వైద్య సాయం 5 లక్షల నుండి రూ.10 లక్షలకు పెంచిందని, ఆ మేరకు ఎంపానల్మెంట్ ఉన్న ఆస్పత్రులలో చికిత్స పొందవచ్చని తెలిపారు. ఈ కార్యక్రమాల్లో జిల్లా వైద్య, ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ కె. ప్రమోద్ కుమార్, తహసిల్దార్ రాజయ్య, ఎం.పి.పి. కొండా శంకర్, కౌన్సిలర్ రమాదేవి, తదితరులు పాల్గొన్నారు.

# పరకాలను జిల్లా కేంద్రంగా ప్రకటించాలని ఎమ్మెల్యేను కోరిన విలేకరులు..



**హనుమకొండ /పరకాల /డిసెంబర్ 10, అక్షరం న్యూస్:** పాత తాలూకాలను జిల్లా కేంద్రాలుగా మాజీ ముఖ్యమంత్రి చంద్రశేఖర రావు ఏర్పాటు చేశారని అందులో పరకాలను జిల్లా కేంద్రం ఇవ్వకుండా అన్యాయం చేశారని అన్నారు. పరకాల ప్రాంతం రజాకారులను ఎదిరించి పోరాడిన ఉద్యమ గడ్డ అని అలాంటి పరకాలను జిల్లా కేంద్రంగా ఏర్పాటు చేయలేదని ప్రస్తుత ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి పరకాల ప్రాముఖ్యతను వివరించి జిల్లా కేంద్రంగా ఏర్పాటు చేసేందుకు కృషి చేయాలని పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్ రెడ్డిని కలిసి వినతిపత్రం ఇచ్చిన పరకాల జర్నలిస్టులు. ఈ కార్యక్రమంలో పరకాల జర్నలిస్టులు రేపాల నరసింహారావు, భలేరవ్ బాబ్జి రావు, బండి కుమార్, రావుల రాజు, పసుల నాగరాజు, రఘువీర్, భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

# త్యాగదనులు నిర్మించిన సంఘం..







**- చరిత్ర కలిగిన యూనియన్ ఏఐటీయూసీ గెలుపు కోసం సైనికుల పనిచేయండి.**
**- ఆర్జీవన్ జనరల్ బాడీ సమావేశంలో కార్యకర్తలకు పిలుపునిచ్చిన ఏఐటీయూసీ నాయకులు.**




**గోదావరిఖని ప్రతినిధి/పెద్దపల్లి/డిసెంబర్ 10/ అక్షరం న్యూస్:** సింగరేణి లో త్యాగదనులు నిర్మించిన సంఘం చరిత్ర కలిగిన యూనియన్ ఏఐటియుసి గెలుపు కోసం సైనికుల్లా పని చేయాలని సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్ ఏఐటియుసి అధ్యక్షులు కామ్రేడ్ వాసిరెడ్డి సీతారామయ్య, ప్రధాన కార్యదర్శి కామ్రేడ్ కొరిమి రాజ్ కుమార్ పిలుపు నిచ్చారు.ఆదివారం గోదావరిఖని భాస్కర్ రావు భవన్లో జరిగిన ఏఐటియుసి ఆర్జీ వన్ జనరల్ బాడీ సమావేశంలో వారు పాల్గొని మాట్లాడుతూ సింగరేణి లో దీపావళి బోనస్,లాభాల్లో వాటా,పెన్షన్,రఘునాథ రెడ్డి అవార్డు ద్వారా ఎక్కువ క్యాటగిరి లాంటి విశిష్టమైన హక్కులు సాధించిన చరిత్ర సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్ ఏఐటియుసి కి ఉందని వారు పేర్కొన్నారు.సింగరేణి లో యాక్టింగ్ క్లర్కుల పర్మినెంట్, ఎస్.డి.ఎల్ ఆపరేటర్లకు క్యాటగిరి పెంచి ఏరియర్స్ ఇప్పించిన ఘనత ఏఐటియుసి దేనని తెలిపారు. సింగరేణి లో గుర్తింపు సంఘం ఎన్నికలు లేనప్పుడే లెక్కలేనన్ని హక్కులు సాధించడం తో పాటు కార్మిక శ్రేయస్సు కోసం విరామమెరుగక నిరంతరం పాటుపడిన యూనియన్ ఏఐటీయూసీ మాత్రమేనని వారు ఉద్ఘాటించారు.సింగరేణి లో గుర్తింపు సంఘం ఎన్నికలు వాయిదా వేయడానికి సహకరించిన సంఘాలు ఏవిధంగా ఓట్లడుగుతారని వారు విమర్శించారు.న్యాయస్థానం ద్వారా తీర్పు వెలువరించిన యూనియన్ ఏఐటియుసి కె కార్మిక వర్గం చుక్క గుర్తు పైన అధిక సంఖ్యలో ఓట్లేసిగుర్తింపు సంఘం గా గెలిపించాలని వారు విజ్ఞప్తి చేశారు. ప్రభుత్వం తో,యాజమాన్యం తో పోరాడే సంఘం ఏఐటియుసి గెలిస్తెనె కార్మికుల కు మేలు జరుగుతుం దని,అవినీతి కి ఆస్కారం లేకుండా నీతిగా,నిజాయితీ గా కృషి చేస్తామని వారు హామీ ఇచ్చారు. ఏఐటియుసి ఆర్జీ వన్ బ్రాంచి కార్యదర్శి ఆరెల్లి పోషం అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో లో ఏఐటీయూసీ ఉప ప్రధాన కార్యదర్శి మడ్డి ఎల్లా గౌడ్, కేంద్ర కార్యదర్శి కవ్వంపల్లి స్వామి,గోవర్ధన్, కె.కనకరాజు, కన్నం లక్ష్మి నారాయణ, రంగు శ్రీనివాస్, సంకె అశోక్, మాదన మహేష్, మద్దెల దినేష్, ఎం.ఎ.గౌస్ తో పాటు ఆయా గనులు డిపార్ట్మెంట్లు ఓసిపి 5 లకు చెందిన కార్యదర్శులు, ఆఫీసు బేరర్సు, కార్యకర్తలు, కార్మికులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.



# రామగుండం లయన్స్ క్లబ్ సేవలు బేష్..

**- డిస్టిక్ గవర్నర్ హనుమండ్ల రాజిరెడ్డి.**
**- ప్రెస్ భవన్ కు బోర్వెల్ మోటర్ బహూకరణ..**




**గోదావరిఖని ప్రతినిధి/పెద్దపల్లి/డిసెంబర్ 10/ అక్షరం న్యూస్:** రామగుండం లయన్స్ క్లబ్ కు డిస్టిక్ గవర్నర్ హనుమాన్ల రాజిరెడ్డి అధికారిక పర్యటనలో బాగంగా ఆదివారం క్లబ్ అధ్యక్షురాలు తానిపర్తి విజయలక్ష్మి, సెక్రటరీ బంక కళావతి, ట్రెజరర్ మనిషా అగర్వాల్ ఆధ్వర్యంలో గోదావరిఖని ప్రెస్ భవన్ కు బోర్ వెల్ మోటర్ అందజేశారు. ఈ కార్యక్రమాల్లో డిస్టిక్ క్యాబినెట్ సెక్రటరీ వెంకటరమణారెడ్డి, ట్రెజరర్ రాజేంద్రప్రసాద్,ఆర్సి అశోక్,జెడ్ సి సోమారపు లావణ్య,మాజీ గవర్నర్ ముద్దసాని ప్రమోద్ కుమార్ రెడ్డి,సీనియర్ సభ్యులు తపాడియా,మేడిశెట్టి గంగాధర్,బంక రామస్వామి,తానిపర్తి గోపాల్ రావు, గుగ్గిళ్ళ రవీంద్ర చారి,కజంపురం రాజేందర్, పి మల్లికార్జున్,డాక్టర్ వెంకటేశ్వర్లు,బాబురావు, ముడతనపల్లి సారయ్య, పోకల ఆంజనేయులు, మనోజ్ కుమార్ అగర్వాల్, బేణిగోపాల్ త్రివేది, ఏలేశ్వరం చంద్రమౌళి, సత్యనారాయణ గుండా రాజు, దొమ్మేటి తిరుపతి తో పాటు లయన్ మహిళలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## కెసిఆర్ ఆరోగ్యం కోలుకోవాలని గుడిలో పూజలు



**మహబూబాబాద్ జిల్లా/ గంగారం/ డిసెంబర్ 10(అక్షరం న్యూస్) :** మహబూబాబాద్ జిల్లా గంగారం మండల బిఆర్ఎస్ పార్టీ గ్రామ కమిటీ అధ్యక్షుడు డిల్లీ సాగర్ గంగారం మండల యూత్ కార్యదర్శి దుర్గం సాంబయ్య ఆధ్వర్యంలో కోమట్లగూడెం శ్రీ సీతారామచంద్ర స్వామి దేవాలయంలో మాజీ ముఖ్యమంత్రి కెసిఆర్ హైదరాబాద్ యశోద హాస్పిటల్ నిన్నా హిప్ రీప్లేస్మెంట్ సర్జరీ పూర్తి అయినది తోరగా కోలుకోవాలని గుడిలో పూజచేసి కెసిఆర్ కోలుకోవాలని దేవుణ్ణి వేడుకున్నారు గంగారం మండల నాయకులు గ్రామ సర్పంచ్ గోగ్గెల సుగుణ లక్ష్మయ్య దుర్గం నారాయణ బర్ల సుధాకర్ వనం యాక(బం అర్చకుడు కాసుల (కిష్ణ మాచారి కార్యకర్తలు (పజలు తదితరులు పాల్గొన్నారు

## జాతీయ సాహితి పురస్కారం అందుకున్న ఓజ్జా శ్రీనివాస్ యాదవ్



**ఓదెల/ పెద్దపల్లి డిసెంబర్ 10 (అక్షరం న్యూస్):** ఓదెల మండలం లోని అబ్బిడిపల్లి గ్రామ సర్పంచ్ ఒజ్జా కొమల శీ నివాస్ యాదవు తెలుగు వెలుగు జాతీయ సేవ సాహితి పురస్కార అవార్డు అందుకున్నారు ఆదివారం విజయవాడలో జరిగిన జాతీయ సాంస్కృతిక సంగీత నృత్య సమ్మేళనంలో తెలుగు వెలుగు సంస్థ చైర్మన్ రాజు చేతుల మీదుగా శ్రీనివాస్ అవార్డు అందుకున్నారు.

## తెలంగాణ రాష్ట్రంలో రాక్షస పాలన అంతమైంది

**- తెలంగాణ అంబేద్కర్ సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చెప్యాల ప్రకాష్**

**హనుమకొండ/భీమదేవరపల్లి/డిసెంబర్ 10 (అక్షరం న్యూస్):** తెలంగాణ రాష్ట్రంలో రేవంత్ రెడ్డి నాయకత్వంలో రాక్షస పాలన అంతమైందని తెలంగాణ అంబేద్కర్ సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చెప్యాల ప్రకాష్ అన్నారు. మండలంలోని ముల్కనూర్ గ్రామంలో ఆదివారం చెప్యాల ప్రకాష్ మీడియాతో మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర రవాణా, బీసీ సంక్షేమ శాఖ మంత్రిగా బాధ్యతలు స్వీకరించిన పొన్నం ప్రభాకర్ మొట్టమొదటిసారిగా నేడు హుస్నాబాద్ నియోజవర్గానికి వస్తున్న సందర్భంగా ఆయన కు సుస్వాగతం తెలిపారు. తెలంగాణ ఉద్యమ సమయంలో ఎన్నో పోరాటాలు చేసిన పొన్నం ప్రభాకర్ కు కాంగ్రెస్ అధిష్టానం మంత్రి పదవితో సత్కరించడం సంతోషమన్నారు. నీళ్లు, నిధులు, నియామకాల పేరుతో తెలంగాణ రాష్ట్రంలో అధికారంలోకి వచ్చిన గత ప్రభుత్వానికి ప్రజలు తగిన గుణపాఠం చెప్పారని అన్నారు. పొన్నం ప్రభాకర్ ఆధ్వర్యంలో హుస్నాబాద్ నియోజవర్గం అన్ని రంగాల్లో అభివృద్ధి చెందుతుందని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో నాయకులు గుర్రాల భాస్కర్ రెడ్డి, ఉప్పల కుమారస్వామి, చింత రాజు, సిద్ధమల్ల వెంకటేష్, మహమ్మద్ పాషా తదితరులు పాల్గొన్నారు.



లిసోమవారం ప్రజావాణి కార్యక్రమం నిర్వహణ
..జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్
–
పెద్దపల్లి ప్రతినిధి, డిసెంబర్ –10 అక్షరం న్యూస్‌బీ

ప్రజా సమస్యల సత్వర పరిష్కారం కోసం ప్రతి సోమవారం సమీకృత



జిల్లా కలెక్టరేట్ సమావేశ మందిరంలో నిర్వహించే ప్రజావాణి కార్యక్రమాన్ని యధావిధిగా నిర్వహించడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు.
రాష్ట్ర శాసనసభ ఎన్నికల నిర్వహణ నేపథ్యంలో ప్రజావాణి కార్యక్రమాన్ని తాత్కాలికంగా వాయిదా వేయడం జరిగిందని, ప్రస్తుతం శాసనసభ ఎన్నికల ప్రక్రియ ముగిసినందున ప్రజావాణి కార్యక్రమం తిరిగి యధావిధిగా కొనసాగుతుందని జిల్లా కలెక్టర్ ఆ ప్రకటనలో తెలిపారు.



గాంధీ విగ్రహానికి పూల మాల వేసి నివాళ్లు అర్పించిన ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్.
ఈ ప్రాంత బిడ్డగా రామగుండం ప్రాంతాన్ని అభివృద్ధి చేస్తా.

గోదావరిఖని ప్రతినిధి పెద్దపల్లి డిసెంబర్ 10 అక్షరం న్యూస్–:

రామగుండం ఎమ్మెల్యేగా అసెంబ్లీలో ప్రమాణస్వీకారం చేసి మొదటి సారి ఆదివారం గోదావరిఖని ప్రాంతానికి వచ్చిన రామగుండం ఎమ్మెల్యే మక్కాన్ సింగ్ రాజ్ ఠాకూర్ మెయిన్ చౌరస్తాలోని మహాత్మా గాంధీ విగ్రహానికి పూల మాల వేసి నివాళ్లు అర్పించారు.
రామగుండం గడ్డపై పుట్టిన బిడ్డగా మన ప్రాంతాన్ని అభివృద్ధి చేస్తానని అన్నారు.ప్రతి పేద కుటుంబానికి అండగా ఉంటానని తెలిపారు.
ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, కార్పోరేటర్లు,వివిధ విభాగాల అధ్యక్షులు,తదితరులు పాల్గొన్నారు.



ఖేడ్ లో మహాలక్ష్మి పథకం ప్రారంభించిన ఎమ్మెల్యే సంజీవ రెడ్డి

మెదక్ బ్యూరో/నారాయణఖేడ్/డిసెంబర్10(అక్షరం న్యూస్ ):

మహాలక్ష్మి పథకాన్ని నారాయణఖేడ్ ఎమ్మెల్యే డాక్టర్ పట్లోల సంజీవరెడ్డి ప్రారంభించారు. నారాయణఖేడ్ నియోజకవర్గం మండలంలోని రాజీవ్ చౌక్ ఆర్టీసీ బస్టాండ్ లో మహాలక్ష్మి పథకంలో భాగమైన ఆర్టీసీ బస్సులలో మహిళలకు ఉచిత ప్రయాణ పథకాన్ని నారాయణఖేడ్ ఎమ్మెల్యే డాక్టర్ పట్లోళ్ల సంజీవరెడ్డి ప్రారంభించి బస్సులో ప్రయాణించారు.

## నా చివరి శ్వాస వరకు రామగుండం ప్రాంత ప్రజలకు

# అండగా ఉంటా..









**- ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్.**
**- ఎమ్మెల్యేగా ప్రమాణ స్వీకారం చేసి మొదటి సారి రామగుండం ప్రాంతానికి వచ్చిన రాజ్ ఠాకూర్ కు ఘన స్వాగతం పలికిన కాంగ్రెస్ పార్టీ శ్రేణులు,అభిమానులు ,ప్రజలు.**

**గోదావరిఖని ప్రతినిధి/పెద్దపల్లి/డిసెంబర్ 10/ అక్షరం న్యూస్:** రామగుండం ఎమ్మెల్యేగా భారీ మెజారిటీతో గెలిపించిన రామగుండం నియోజకవర్గ ప్రజలకు ధన్యవాదాలు తెలిపిన రామగుండం ఎమ్మెల్యే మక్కాన్ సింగ్ రాజ్ ఠాకూర్.శనివారం అసెంబ్లీలో ఎమ్మెల్యేగా ప్రమాణ స్వీకారం చేసి ఆదివారం మొదటి సారి రామగుండం ప్రాంతానికి వచ్చిన రాజ్ ఠాకూర్ కి బసంత్ నగర్ వద్ద పాలకుర్తి మండల కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో,బుగ్గ రోడ్డు వద్ద అంతర్గాం మండల కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో,బి పవర్ హౌజ్ గడ్డ వద్ద రామగుండం కార్పోరేషన్ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున రాజ్ ఠాకూర్ కి ఘన స్వాగతం పలికారు.. బి పవర్ హౌజ్ నుండి గోదావరిఖని వరకు కాంగ్రెస్ పార్టీ శ్రేణులు భారీ ఎత్తున బైక్ ర్యాలీతో తీసారు.
ఈ సందర్భంగా రాజ్ ఠాకూర్ మాట్లాడుతూ రామగుండం నియోజకవర్గం ప్రజలు నాపై నమ్మకంతో నన్ను అధిక మెజారిటీతో ఎమ్మెల్యేగా గెలిపించడం జరిగిందని,నా చివరి శ్వాస ఉన్నంత వరకు ఈ ప్రాంత అభివృద్ధి కోసం పని చేస్తానని అన్నారు.ఎన్నికల సమయంలో ఇచ్చిన మాట ప్రకారం ప్రతి సమస్యపై పోరాటం చేసి సమస్యలను పరిష్కరిస్తానని, రామగుండం ప్రాంతానికి పూర్వ వైభవం తీసుకువస్తా నని తెలిపారు.కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన ఆరు గ్యారంటీలను వంద రోజుల్లో అమలు చేస్తామని, అధికారంలోకి వచ్చిన 3రోజుల్లోనే మహిళలకు ఉచిత బస్సు సౌకర్యం,10లక్షల వరకు ఆరోగ్య శ్రీ ఉచిత వైద్యం పథకలను అమలు చేయడం జరిగిందని పేర్కొన్నారు..నా గెలుపు కోసం సైనికుడిల పని చేసిన నాయకులకు,కార్యకర్తలకు, ప్రజలకు,తదితరులకు ధన్యవాదాలు తెలిపారు.పెద్ద ఎత్తున ప్రజలు రాజ్ ఠాకూర్ ని శాలువాలతో పూల మాలలతో సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, కార్పోరేటర్లు,వివిధ విభాగాల అధ్యక్షులు,ప్రజలు తదితరులు భారీ సంఖ్యలో పాల్గొన్నారు.



# మాట ఇచ్చినం.. నెరవేరుస్తున్నాం..

× ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్
ఆర్టీసీ బస్సుల్లో మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం స్కీమ్ ను ప్రారంభించిన రామగుండం నియోజకవర్గ ఎమ్మెల్యే మక్కాన్ సింగ్ రాజ్ ఠాకూర్.
గోదావరిఖని ప్రభుత్వ ఆస్పత్రిలో రాజీవ్ ఆరోగ్యశ్రీ వైద్య సాయం రూ.10లక్షలు పథకం ప్రారంభం.

**గోదావరిఖని ప్రతినిధి పెద్దపల్లి డిసెంబర్ 10 అక్షరం న్యూస్:** కాంగ్రెస్ పార్టీ ఇచిన మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం స్కీమ్ 'మహాలక్ష్మి' పథకాన్ని ఆదివారం సాయంత్రం రిబ్బన్ కట్ చేసి ఉచిత బస్ టికెట్లను ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్ మహిళలకు అందజేశారు.

ఈ సందర్భంగా రాజ్ ఠాకూర్ గారు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం కాంగ్రెస్ పార్టీ అధికారంలో వచ్చిన రెండు రోజుల్లోనే మహాలక్ష్మి పథకంలో భాగంగా మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, చేయూత పథకంలో భాగంగా రాజీవ్ ఆరోగ్యశ్రీ వైద్య సాయం రూ. 10లక్షలు అందించడం జరుగుతుందని అన్నారు.

ఆదివారం సాయంత్రం గోదావరిఖని ప్రభుత్వ ఆస్పత్రి లో పెద్దపల్లి జిల్లా అడిషనల్ కలెక్టర్ అరుణ,మెడికల్ కాలేజి సూపరెండేంట్ హిమ బిందు ఇతర ఉన్నతాధి కారులతో కలిసి ప్రారంభోత్సవ కార్యక్రమంలో ఎమ్మెల్యే మక్కాన్ సింగ్ ఠాకూర్ పాల్గొన్నారు.

ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్పోరేటర్లు,కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.








## తిరుపతిలో అఖండ హరినామ సంకీర్తనలు



**జనగామ జిల్లా/ రఘునాథపల్లి/( అక్షరం న్యూస్) డిసెంబర్ 10 :** తిరుమల తిరుపతి దేవస్థానంలో రఘునాథపల్లి మండలంలోని గోవర్ధనగిరి గ్రామానికి చెందిన శ్రీ బాలాంజనేయ భజన మండలి సభ్యులు పాల్గొని అఖండ హరినామ సంకీర్తనలు చేసి భక్తులందరినీ ఆనందింప చేసి వెంకటేశ్వర స్వామి వారి ఆశీస్సులు పొందారు ఈ భజన కార్యక్రమంలో అధ్యక్షులు గొడుగు రాజు తపలిస్టు కుసుంబమధు,దోనికెళ్ల రమేష్, గొట్టిముక్కుల వెంకటయ్య, గొడుగు సారయ్య, ముషీపట్ల నాగమౌళి, ముసీపట్ల ఐలయ్య ఆమనగంటి రామ్ శంకర్,ఎర్రం హరిప్రసాద్,కండ్లకొళ నాగరాజు, మునిగేళ్ల మల్లేశం, గొల్లపల్లి శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు

## అలిగిరెడ్డిని కలిసిన పొన్నం

- తన గెలుపుకు సహకరించినందుకు కృతజ్ఞతలు



**హనుమకొండ/భీమదేవరపల్లి/డిసెంబర్ 10 (అక్షరం న్యూస్):** హుస్నాబాద్ నియోజవర్గం నుండి ఎమ్మెల్యేగా గెలుపొందిన సందర్భంగా హుస్నాబాద్ మాజీ ఎమ్మెల్యే అలిగిరెడ్డి ప్రవీణ్ రెడ్డిని ఆదివారం రవాణా, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా తన గెలుపుకు సహకరించినందుకు అలిగిరెడ్డి ప్రవీణ్ రెడ్డికి పొన్నం ప్రభాకర్ కృతజ్ఞతలు తెలిపారు. ఎమ్మెల్యేగా గెలుపొందిన పొన్నం ప్రభాకర్ కు అలిగిరెడ్డి ప్రవీణ్ రెడ్డి పుష్పగుచ్చం అందజేసి శాలువాతో ఘనంగా సన్మానించారు.

# ఆలయాల అభివృద్ధి కాంగ్రెస్తోనే సాధ్యం

- పొన్నం గెలుపుతో వీరన్నకు మొక్కుల చెల్లింపు
- రెడ్ క్రాస్ వైస్ చైర్మన్, కాంగ్రెస్ జిల్లా నాయకులు పెద్ది వెంకటనారాయణ

**హనుమకొండ/భీమదేవరపల్లి/డిసెంబర్ 10 (అక్షరం న్యూస్):**
తెలంగాణ రాష్ట్రంలోని ఆలయాల అభివృద్ధి కాంగ్రెస్తోనే సాధ్యమని రెడ్ క్రాస్ వైస్ చైర్మన్ కాంగ్రెస్ జిల్లా నాయకులు పెద్ది వెంకటనారాయణ అన్నారు. గడిచిన ఎన్నికల్లో హుస్నాబాద్ నియోజకవర్గం నుండి పొన్నం ప్రభాకర్ గెలిచి మంత్రి పదవి స్వీకరించినందుకు గాను, మండలంలోని కొత్తకొండ శ్రీ భద్రకాళి సమేత వీరభద్ర స్వామి దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయ అర్చకులు ఆయనకు ఘన స్వాగతం పలికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. వెంకట నారాయణ స్వామివారికి 108 కొబ్బరికాయల తో కోడె మొక్కులు చెల్లించుకున్నారు. ఈ సందర్భంగా వెంకటనారాయణ మాట్లాడుతూ గత ప్రభుత్వం కొత్తకొండ వీరన్న ను మరిచిందని, ఆలయంలో అభివృద్ధి కుంటుపడిందని స్పష్టం చేశారు. మంత్రి పొన్నం ప్రభాకర్ ఆధ్వర్యంలో జనవరిలో నిర్వహించబోయే వీరభద్ర స్వామి వారి బ్రహ్మోత్సవాలను అత్యంత వైభవోపేతంగా నిర్వహించనున్నట్లు తెలిపారు. పొన్నం ప్రభాకర్ కాంగ్రెస్ అధిష్టానంతో మాట్లాడి కొత్తకొండ వీరన్న ఆలయ అభివృద్ధి కోసం కృషి చేస్తారని ఆశాభావం వ్యక్తం చేశారు. అనంతరం కొత్తకొండ ఆలయంలోని ఆలయ సిబ్బందికి దుప్పట్లు పంపిణీ చేసి తమ దాతృత్వాన్ని చాటుకున్నారు. ఆలయ అర్చకులు ఆయనకు తీర్థప్రసాదాలు అందజేసి సత్కరించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు చిట్టెంపల్లి ఐలయ్య, కొత్తకొండ దేవస్థానం మాజీ చైర్మన్ చంద్రశేఖర్ గుప్తా, లక్ష్మారెడ్డి, కొలుగూరి రాజు, ఆదరి రవీందర్, మాడుగుల సంపత్, గుడికందుల రాజు, చిట్కూరి అనిల్, పోగుల శ్రీకాంత్ తదితరులు ఉన్నారు..



## సింగరేణిలో ప్రత్యామ్నాయంగా మార్పుకోసం ముందుకు వస్తున్నాం..

- సిఐటియును గేలిపించండి



**మంచిర్యాలబ్యూరో/రామకృష్ణాపూర్,డిసెంబరు10 (అక్షరం న్యూస్) :** సింగరేణిలో ప్రత్యామ్నాయంగా మార్పు కోసం ముందుకు వస్తున్నామని సింగరేణి బొగ్గు సంస్థలు జరిగే కార్మికుల గుర్తింపు సంఘం ఎన్నికలలో సిఐటియును గెలిపించాలని సింగరేణి కాలరీస్ ఎంప్లాయిస్ యూనియన్ సిఐటియు డిప్యూటీ జనరల్ సెక్రటరీ నాగరాజు గోపాల్ అన్నారు.ఆ క్రమంలో చూస్తే..సింగరేణి కాలరీస్లోని మందమర్రి డివిజన్ పరిధిలో గల రామకృష్ణాపూర్ లోని ఆ యూనియన్ ఆఫీసులో ఆదివారం సింగరేణి కాలరీస్ ఎంప్లాయిస్ యూనియన్ సిఐటియు ఆధ్వర్యంలో ముఖ్య కార్యకర్తలతో సింగరేణిలో కార్మికుల గుర్తింపు సంఘం ఎన్నికలపైన తీసుకోవలసిన జాగ్రత్తలు నిర్ణయాలపై ఆరోజు సమావేశం నిర్వహించారు.ముఖ్యంగా గత కొన్ని సంవత్సరాలుగా సింగరేణి కార్మికులకు సొంత ఇంటి కల కావాలని సింగరేణి వ్యాప్తంగా పోరు యాత్ర మొదలుపెట్టి సొంతింటి కలతో కార్మికులకు అవగాహన తీసుకురావడం జరిగిందని ఆయన తెలిపారు.దాంతో 2011 నుంచి అలవెన్స్ లపై ఐటి మాఫీ కొరకు పోరాటం చేస్తున్నా 30వేల పైచీలకు కార్మికులతో సంతకాల సేకరణ చేసి ఇందిరాపార్క్ వద్ద కూడా ధర్నా చేశామని బిఆర్ఎస్ కోల్ బెల్ట్ ఎమ్మెల్యేలకు సంబంధిత అంశాలపై వినతి పత్రాలు ఇచ్చిన ఏనాడు కూడా అసెంబ్లీలో స్పందించలేదన్నారు.కాగా నేడు కాంగ్రెస్ గెలిచిన ఎమ్మెల్యేలకు సైతం తెలుపుతున్నట్లు వివరించారు.చివరకు అన్ని యూనియన్లు,రాజకీయ పార్టీల ను కూడా ఆ అంశాలపై స్పందించే స్థాయికి తీసుకురావడం జరిగిందన్నారు.ఆ గెలిచిన యూనియన్లు స్ట్రక్చర్ సమావేశాలు నిర్వహించకుండా క్వార్టర్లు డిప్యూటేషన్ల పైరవీలకు పరిమితమై సమస్యలు పట్టించుకోకపోతే సిఐటియుగా సంబంధిత సమస్యలపై పోరాడుతున్నామన్నారు.ప్రభుత్వ అనుబంధ సంఘాలు ఉంటే కార్మిక సమస్యలపై యాజమాన్యాన్ని ప్రశ్నించరని టిబిజికేఎస్ వలన కార్మికులకు తెలిసి వచ్చిందని,చివరకు కార్మికులకు శుభ్రమైన నీళ్లు కూడా ఇప్పించలేని స్థితి ఉన్నదని తెలిపారు.ఇంటికిరాయి ఇవ్వకుండా ఉన్న రెండు సంఘాల తీరును ప్రశ్నిస్తూ యాజమాన్యంపై ఒత్తిడి తెచ్చి ఇప్పిస్తున్నామని తెలిపారు.అందుకే ఈసారి సిఐటియు ఓటు వేసి గెలిపించాలని కోరారు.ఆ కార్యక్రమంలో బ్రాంచ్ అధ్యక్షులు ఎస్.వెంకట స్వామి,కార్యదర్శి అల్లి రాజేందర్,ఉపాధ్యక్షులు ఐలయ్య,సంజీవ్,వివిధ గనుల పిట్ సెక్రటరీలు జడల ప్రవీణ్,సంకే.వెంకటేష్,ఆయిందాల శ్రీనివాసు,మేడి రాజమల్లు,లింగాల రమేష్,నాగవెల్లి శ్రీధర్,కె.చైతన్య రెడ్డి,భేతీ భరత్,వేణుగోపాల్,దొండనవీన్,ఏ.రాజ్ కుమార్,శ్రీనివాస్,తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ మిత్ర ఆసుపత్రిలో వైద్యం వికటించి వ్యక్తి మృతి?

- లక్ష రూపాయలకు ప్రాణం విలువ వెలకట్టిన వైనం..




**మంచిర్యాలబ్యూరో, డిసెంబరు 10, (అక్షరం న్యూస్) :** జిల్లా కేంద్రంలోని మంచిర్యాల పట్టణంలో గల శ్రీ మిత్ర ఆసుపత్రిలో వైద్యం వికటించి ఒక వ్యక్తి ఆదివారం మృతి చెందాడు.ఆ క్రమంలో చూస్తే..పూర్తి వివరాల్లోకి వెళితే..మహారాష్ట్రలోని సిరివంచకు చెందిన చంద్రయ్య అనే వ్యక్తి యొక్క కాలు విరిగింది.దాంతో అతనికి వైద్య చికిత్స నిమిత్తం మంచిర్యాలలోని శ్రీ మిత్ర ఆసుపత్రికి ఆ వ్యక్తిని కుటుంబ సభ్యులు తీసుకొచ్చారు.కాగా వైద్యం వికటించి చంద్రయ్య అనే వ్యక్తి మృత్యువాత పడ్డారని తెలుస్తుంది.అయితే కాలు చికిత్స కోసం వస్తే ఆ వ్యక్తి చనిపోవడం ఏమిటని కుటుంబ సభ్యులు ఆగ్రహం వ్యక్తం చేశారు.దాంతో ముమ్మాటికి వైద్యం వికటించి ఆ వ్యక్తి మరణించడం జరిగిందని బాధిత కుటుంబ సభ్యులు ఆరోపించారు.ఆ నేపథ్యంలో ఆసుపత్రి యాజమాన్యం మృతుని బాధితులకు లక్ష రూపాయల నష్టపరిహారం చెల్లించినట్లు తెలుస్తోంది.కాగా ఇంకా మరిన్ని పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది.

# పరకాలకు నయా బాద్ షా..









**- నినాదాలతో దద్దరిల్లిన ఎమ్మెల్యే కార్యాలయం.**

**- క్యాంపు కార్యాలయంలో అడుగుపెట్టిన ఎమ్మెల్యే రేవూరి..**

**- మహిళలకు ఉచిత ఆర్టీసీ ప్రయాణం, వైద్య సేవలను ప్రారంభించిన ఎమ్మెల్యే రేవూరి.**

**హనుమకొండ /పరకాల /డిసెంబర్ 10, అక్షరం న్యూస్:** పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్ రెడ్డి శనివారం ఎమ్మెల్యేగా ప్రమాణస్వీకారం చేసిన అనంతరం మొదటిసారిగా పరకాల నియోజకవర్గంలో గీసుకొండ మండలం కొమ్మాల లక్ష్మీనరసింహ ఆలయంలో ప్రత్యేక పూజలు చేసుకొని పరకాల పట్టణానికి చేరుకొని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయాన్ని ప్రారంభించారు. క్యాంపు కార్యాలయంలో అడుగుపెట్టగానే కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు ఒక్కసారిగా జై కాంగ్రెస్, జై రేవంత్ రెడ్డి, జై రేవూరి అనే నినాదాలతో స్వాగతం పలికారు. పరకాల క్యాంపు కార్యాలయం కాంగ్రెస్ నినాదాలతో దద్దరిల్లింది. నూతన ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్ రెడ్డి తన కార్యాలయంలో ఆసీనుడు అవడంతోనే కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తల ఉత్సాహం రెట్టింపు అయింది. తదనంతరం పరకాల పట్టణంలో విజయోత్సవ ర్యాలీలో పాల్గొని అంబేద్కర్ విగ్రహానికి పూలమాలవేసి అభివాదం చేశారు.

### ఉచిత ఆర్టీసీ సేవలు ,ఆరోగ్య సేవలను ప్రారంభించిన ఎమ్మెల్యే రేవూరి..

కాంగ్రెస్ ప్రభుత్వం ప్రవేశపెట్టిన 6 గ్యారంటీలలో రెండు గ్యారెంటీలను శనివారం ప్రారంభించిన రాష్ట్ర ప్రభుత్వం అందులో భాగంగా పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్ రెడ్డి ఆదివారం మధ్యాహ్నం మహిళలకు ఉచిత ఆర్టీసీ ప్రయాణాన్ని ప్రారంభించారు. అదేవిధంగా 10 లక్షల ఆరోగ్య భీమాను ప్రారంభించడం జరిగింది. విజయోత్సవరాల్లో రేవూరి ప్రకాష్ రెడ్డి మాట్లాడుతూ పరకాల లో జరిగిన అవకతవకలపై ఎవరిని వదిలిపెట్టేది లేదని వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవడం జరుగుతుందని హెచ్చరించారు. పరకాల పట్టణ అభివృద్ధికి కృషి చేస్తానని ప్రజలందరూ తనకు సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో పరకాల నియోజకవర్గ కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# రాజీవ్ ఆరోగ్యశ్రీ భీమా ప్రారంభించిన ఖేడ్ ఎమ్మెల్యే



**మెదక్ బ్యూరో/నారాయణఖేడ్/డిసెంబర్10(అక్షరం న్యూస్):** సంగారెడ్డి జిల్లా నారాయణఖేడ్ నియోజక వర్గం పట్టణంలో ప్రభుత్వ ఆసుపత్రిలో చేయూత పథకంలో భాగమైన రాజీవ్ ఆరోగ్యశ్రీ బీమా పథకాన్ని ఎమ్మెల్యే డాక్టర్ పట్లోళ్ల సంజీవరెడ్డి లాంచనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా అయన మాట్లాడు తూ... పేదలందరికీ కార్పొరేట్ వైద్యం అందించేం దుకు చేయూత పథకం కింద రాజీవ్ ఆరోగ్యశ్రీ బీమా సాయాన్ని రూ.10 లక్షలకు పెంచుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయం తీసుకుందన్నారు. రాజీవ్ ఆరోగ్యశ్రీ పథకం కింద ఎంపిక చేసిన అన్ని ఆసుపత్రుల్లో వైద్యం అందించే దిశగా ప్రభుత్వం చర్యలు చేపట్టింది అని తెలియజేశారు ఈ కార్యక్రమం లో పట్లోళ్ల సుధాకర్ రెడ్డి జిల్లా నాయకులు. ఎంపీపీ చాంది భాయ్ రామ్చుందర్ చౌహన్. మున్సిపల్ ఫ్లోర్ లీడర్ ఆనంద్ స్వరూప్ షట్కర్. ఉప ఫ్లోర్ లీడర్ దారం శంకర్ సెట్. కౌన్సిలర్లు హనుమాన్లు. వివేకానంద. విట్టల్ ఎంపిటిసి. శంకర్ ముదిరాజ్ సంఘం తాలూకా అధ్యక్షులు. అల్కారి సత్యనారాయణ మాజీ ఎంపీపీ .మండలం పార్టీ అధ్యక్షులు తయార్ అలీ. స్వప్న శంకరయ్య స్వామి సర్పంచ్ సిర్గాపూర్ .ప్రభాకర్ రెడ్డి సర్పంచ్ సంజీవ్ పటేల్. అరిఫ్.రషీద్ హాస్పిటల్ అధికారులు డాక్టర్లు సిబ్బంది తదితర నాయకులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ అంటేనే నమ్మకం..
# నమ్మకమంటేనే కాంగ్రెస్...

- ఆరు గ్యారెంటీలలో రెండు పథకాలు అమలు...
- మేనిఫెస్టోలో ఇచ్చిన హామీలు దశలవారీగా అమలు..
- కాంగ్రెస్ యువజన నాయకులు సొరపు మణికంఠ....

**మహబూబాబాద్/కేసముద్రం/డిసెంబర్ 10/అక్షరం న్యూస్:** ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో కొత్త ప్రభుత్వం కొలువుదీరిన తర్వాత ఏవైతే ఎన్నికలలో ఇచ్చినటువంటి 6 గ్యారెంటీలు ఉన్నాయో ఆ ఆరు గ్యారంటీల్లో భాగంగా శనివారం సోనియా గాంధీ పుట్టిన రోజు సందర్భంగా రెండు పథకాలను అమలు చేయడానికి శ్రీకారం చుట్టడం జరిగిందని కేసముద్రం కాంగ్రెస్ పార్టీ యువజన నాయకులు సొరపు మణికంఠ అన్నారు.ఆదివారం కేసముద్రం మండల కేంద్రం లో పత్రిక ప్రకటన విడుదల చేసి మాట్లాడారు... ఆరోగ్యశ్రీ పథకాన్ని కాంగ్రెస్ ప్రభుత్వం 10 లక్షలకు పెంచుతూ తెలంగాణ ప్రజలకు వర్తింపజేశారన్నారు.శనివారం నుండే పలు ఆసుపత్రుల్లో ఎవరైతే అర్హత ఉందో అందరికీ ఇది అమల్లోకి వచ్చిందన్నారు.అదే మాదిరిగా తెలంగాణ ఆడపడుచులకు మహాలక్ష్మి పథకం కింద తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా ఉచిత బస్ ప్రయాణము చేయడానికి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చేతుల మీదుగా ప్రారంభించారన్నారు.ఈ పథకాల అమలు చూసిన తర్వాత బీఆర్ఎస్ ఎమ్మెల్యే హరీష్ రావుకు చెమటలు పట్టాయని,వారి హయాంలో రాష్ట్ర ఖజానాను దివాళ చేశారని అందుకే 6 గ్యారంటీల అమలు సాధ్యం కాదని హరీష్ రావు అనుకున్నారని దుయ్యబట్టారు.ఊహించని విధంగా పథకాలను అమలు చేస్తుంటే వారికి వణుకు మొదలైందని పేర్కొన్నారు.వాళ్ళ పార్టీ ఉనికి ఎక్కడ



ప్రశ్నార్ధకమవుతుందోనని భయంతో లేనిపోని విమర్శలు చేయడం మొదలు పెట్టారన్నారు.మాట్లాడిన మాటలు,ఉచిత సలహాలు ఇచ్చే విధంగా హరీష్ రావు మాట్లాడుతున్నారని,వారి సలహాలు తీసుకునే పరిస్థితిలో మా ప్రభుత్వం లేదన్నారు.కాంగ్రెస్ ప్రభుత్వం అంటేనే రైతులకు,మైనార్టీలకు అన్ని వర్గాలకు అండగా ఉండే పార్టీ అని భారత దేశ చరిత్ర చెప్తుందన్నారు.బ్యాంకుల జాతీయకరణ నుండి పేద ప్రజలు ఎవరైతే ఉన్నారో వారికి పనికి ఆహార పథకం కాంగ్రెస్ పార్టీ ఆవిష్కరించి ప్రజలు సుఖసంతోషాలతో ఉండాలని కోరుకునే పార్టీ కాంగ్రెస్ పార్టీ అన్నారు.అంతేకాకుండా రైతులకు రైతు భరోసా కింద ఎకరానికి రు.7,500 ఇచ్చే శక్తి ఉందని రెండు దపాలకు రూ.15000 వేలు అందజేస్తామన్నారు. దీంతోపాటు రైతు భరోసా కల్పిస్తూ రెండు లక్షల రుణమాఫీ చేస్తూ,రైతు అనే వ్యక్తి వడ్డీ వ్యాపారి చేతుల్లోకి వెళ్లకూడదని వడ్డీ లేని రుణం కింద మూడు లక్షల రూపాయలను కాంగ్రెస్ ప్రభుత్వం అందజేస్తుందన్నారు.తూచా తప్పకుండా సరైన సమయంలో ఇచ్చినటువంటి హామీలను తప్పకుండా అమలు చేస్తామన్నారు.ప్రభుత్వం ఏర్పడి రెండు రోజులు కాకముందే బీఆర్ఎస్ విమర్శ సరైంది కాదన్నారు.బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో ఇచ్చిన హామీలు నిరుద్యోగ భృతి,దళితులకు మూడెకరాల భూమి,ఇంటికొక ఉద్యోగము మాటల్లోనే ఉన్నాయని, ప్రశ్నించే అర్హత మీకు లేదన్నారు.దీనితోపాటు సూచించే అధికారం కూడా లేదన్నారు.ఇలాంటి మాటలు మానుకోవాలని వారు సూచించారు.రాష్ట్ర ఆర్థిక శాఖను దివాళి తీయించి రాష్ట్ర ఖజానాను తాకట్టు పెట్టిన ఘనత బీఆర్ఎస్ ప్రభుత్వందేనని అన్నారు.ప్రతి వ్యక్తి పైన,పుట్టే బాబు పైన కూడా రూ. 1,50,000 అప్పు చేసిన ఘనత వీరికి దక్కుతుందన్నారు.మిగులు బడ్జెట్ ఉన్న తెలంగాణలో ఐదు లక్షల కోట్ల అప్పుకు తీసుకొచ్చారన్నారు.మేము వనరులు సమకూర్చుకొని సరైన సమయంలో రైతులకు ఎలాంటి ఆటంకాలు లేకుండా రైతు భరోసా కొనసాగిస్తామన్నారు.ఎన్నికల సమయంలో రైతుబంధు ఇస్తామని ప్రగల్బాలు పలికి ఇచ్చేందుకు ఖజానా ఖాళీగా ఉండటంతో ఎన్నికల నిబంధన ఉల్లంఘిస్తూ టింగ్ టింగ్ అని సభలో చెప్పి రైతులకు రైతుబంధు ఇచ్చే ఇష్టం లేక ఆపింది బీఆర్ఎస్ ప్రభుత్వం అన్నారు.తప్పకుండా కాంగ్రెస్ పార్టీ ఆరు గ్యారెంటీలతో పాటు మేనిఫెస్టోలో ఇచ్చిన హామీలు అన్ని అమలు చేసి తీరుతామన్నారు..

# 22న ఆదివాసీ నాయక్ పోడు మంచిర్యాల జిల్లా కమిటీ ఎన్నికలు



- మైసమ్మ తల్లికి నిత్యపూజ-జాతరకు ఏర్పాట్లు చేయాలని తీర్మానం
- గాంధారి ఖిల్లా మైసమ్మ జాతర ఆలయ ప్రాంగణంలో నాయకుల సమావేశం

**మంచిర్యాలబ్యూరో/రామకృష్ణాపూర్,డిసెంబరు10,( అక్షరం న్యూస్) :** ఆదివాసీ నాయక్ పోడు మంచిర్యాల జిల్లా కమిటీ ఎన్నికలు ఈ నేల 22న నిర్వహించడంతోపాటు బొక్కలగుట్ట ప్రాంతంలోని గాంధారి ఖిల్లా మైసమ్మ తల్లికి నిత్య పూజ ఇంకా ఆ జాతరకు తగిన విధంగా ఏర్పాట్లు చేయాలని ఆదివాసి నాయక్ పోడు నాయకులు తెలిపారు.ఆ క్రమంలో చూస్తే..జిల్లాలోని మందమర్రి మండలంలో గల రామకృష్ణాపూర్ పోలీస్ స్టేషన్ పరిధిలోని బొక్కలగుట్ట గ్రామపంచాయతీ పరిధిలో గల గాంధారీ ఖిల్లా మైసమ్మ జాతర ఆలయ ప్రాంగణంలో ఆదివారం ఆదివాసీ నాయక్ పోడు రాష్ట్ర గౌరవ అధ్యక్షులు మెసినేని రాజన్న అధ్యక్షతన మంచిర్యాల జిల్లా మాజీ అధ్యక్షులు లౌడం రాజ్ కుమార్ ఆధ్వర్యంలో సంబంధిత కుల సంఘం నాయకుల ముఖ్యమైన సమావేశం నిర్వహించారు.ఆ సమావేశంలో రెండు ఎజెండాలపైన సంబంధిత సంఘం నాయకులు తీర్మానాలు చేయుటకు సభ్యుల అభిప్రాయాలు సైతం తీసుకున్నారు.దాంట్లో మొదటగా మంచిర్యాల జిల్లా ఆదివాసి నాయక్ పోడు జిల్లా కమిటీ ఎన్నికలు నిర్వహించాలని తెలిపారు.అలాగే గాంధారి ఖిల్లా మైసమ్మకు నిత్య పూజ ఇంకా ఆ జాతర కొరకై తగిన విధంగా ఏర్పాటు చేయాలని చర్చలు సాగించారు.ఆ నేపథ్యంలోనే
మొదటి ఎజెండాలో ఆదివాసీ నాయక్ పోడు జిల్లా ఎన్నికలు ఈ నెల 22న శుక్రవారం రోజున జరపడానికి తీర్మానించారు.అదేవిధంగా రెండవ ఏజెండాగా గాంధారి ఖిల్లా మైసమ్మ తల్లికి నిత్య పూజ-జాతర ఏర్పాట్లు చేయడానికి ఏకగ్రీవంగా తీర్మానం చేశారు.దాంతో తగిన విధంగా సలహాలు సూచనలు తీసుకున్నారు.

# మనో చైతన్యను సందర్శించిన డైరెక్టర్ పా అండ్ ఫైనాన్స్ ఎన్.బలరాం ఐ ఆర్ ఎస్

**- జి ఎం చింతల శ్రీనివాస్**



**గోదావరిఖని ప్రతినిధి/పెద్దపల్లి/డిసెంబర్ 10/అక్షరం న్యూస్:** మనో చైతన్య వికలాంగుల వృతి శిక్షణ కేంద్రంను డైరెక్టర్ పా అండ్ ఫైనాన్స్ ఎన్.బలరాం ఐ.అర్.ఎస్, ఆర్జీ-1 జియం చింతల శ్రీనివాస్ లు ఆదివారం సందర్శించారు.

ఈ సందర్భంగా డైరెక్టర్ పా బలరాం మాట్లాడుతూ దివ్యాంగులైన పిల్లల తో గడపటం ఎంతో ఆనందంగా ఉందని,వారి లో దాగి ఉన్న కల్మషం లేని నిష్పక్షాపాత ప్రేమ ఎంతో గొప్పదని తెలిపారు.వారిని మనసమాజం లో ఒకరిగా వివిధ అంశాములలో మెలకువలు నేర్పి వారిలో దాగి ఉన్న గ్రహణ శక్తిని ప్రోత్సహించుటకు వారితో పలు స్టేషనరీ ఉత్పత్తులను తయారు చేపించటం గొప్ప గా ఉందని అన్నారు.మానసిక వికలాంగుల అభ్యున్నతికి తమ వంతు సహాయ సహకారం సింగరేణి సంస్థ అందిస్తుందని అన్నారు.ఈ సందర్బంగా మనోచైతన్య పరిసరాలను,క్లాస్ రూం లను పరిశీలించారు.మనోచైతన్య లో మానసిక వికలాంగులు తయారు చేస్తున్న ఫైల్స్,నోట్ బుక్స్, కవర్స్,ఫోల్డర్ ఫైల్స్,స్వీట్ బాక్స్ లు,ల్యామినేటెడ్ కవర్స్ తయారి విదానాన్ని పరిశీలించారు,వారి ఎంతో నైపుణ్యంతో ఎంతో చక్కగా తయారు చేస్తున్నారని వారిని అభినందించారు.

ఈ కార్యక్రమంలో మనోచైతన్య నిర్వాహకులు డి.కృష్ణ కుమార్,పర్సనల్ మేనేజర్ కిరణ్ బాబు, సెక్యూరిటి ఆఫీసర్ వీరా రెడ్డి మనోచైతన్య విద్యార్థులు శిక్షకులు పాల్గొన్నారు.



# అణిచివేత దోరణే B.R.Sను ఆగం చేసింది..



**మహబూబాబాద్/కేసముద్రం/ డిసెంబర్ 10/అక్షరం న్యూస్:** టిఆర్ఎస్ ఏర్పడినప్పటి నుండి తెలంగాణ ఆవిర్భావం వరకు గెలుపు-ఓటమి చవిచూసినది. తెలంగాణ ఆవిర్భావం తరువాత వచ్చిన అన్ని ఎన్నికల్లో ఫలితాలు సాధించిన బీఆర్ఎస్, 2023లో జరిగిన సాధారణ ఎన్నికల్లో మాత్రం చతికిల పడింది. పది సంవత్సరాల కాలంలో.. అనేక స్కీములను ప్రవేశపెట్టిన కానీ.. ఓటమి తప్పలేదు. ఇందుకు కేసీఆర్ ఒంటెద్దు పోకడ, అణచివేత దోరిణే కారణం అని చెప్పవచ్చు.

**- ఆర్టీసీ కార్మికుల సమ్మె ప్రభావం..**

ఆర్టీసీ ఏర్పడినప్పటి నుంచి ప్రతి పీఆర్సీ అమలు కోసం ముందుగా ప్రభుత్వానికి వినతులు అందించి కొంత సమయం ఇచ్చిన తర్వాత ప్రభుత్వం నుంచి సానుకూలత రాకపోతే చివరి అస్త్రంగా కార్మికులు సమ్మెకు వెళ్లేవారు. ప్రభుత్వం కార్మికులను చర్చలకు పిలిచి, ప్రభుత్వ ఆర్థిక పరిస్థితిని వివరించి కార్మికులకు వాళ్లు అడిగినంత కాకపోయినా.. ఎంతో కొంత ఇచ్చి సంతృప్తి పరిచేది.అది అనాదిగా వస్తున్న ప్రజాస్వామ్య.. పద్దతి. కాని 2019లో కార్మికులు వారి సమస్యల పరిష్కారం కోరకు సమ్మరు దిగితే, చర్చలకు పిలవకుండా పంతానికి పోయి కార్మికులపై అవాకులు, చవాకులు పేలాడు మాజీ సీఎం కేసీఆర్. దిక్కుమాలిన సమ్మె అంటూ, సెల్ఫ్- డిస్ మిస్ అని తన ఇష్టం వచ్చినట్టుగా మాట్లాడి కార్మికుల్లో ఆందోళన కల్గించాడు. మనస్తాపానికి గురై 33మంది కార్మికులు గుండెపోటుతో, ఆత్మహత్యలతో ప్రాణాలు కోల్పోయారు. సమ్మె సమయంలో అనుభవం లేని డ్రైవర్లతో బస్సులు నడిపి ప్రజల చావుకు కారణమయ్యాడు. 52రోజుల సుదీర్ఘ సమ్మెను ఉక్కుపాదంతో అణచివేసాడు. ఆరోజు నుండి కార్మికులకు వేదింపులు కూడా పెరిగాయి. కార్మకులంతా ఆగ్రహాన్ని ఈ సాధారణ ఎన్నికల్లో చూపించారు.

**- నిరుద్యోగుల ప్రభావం:**

నీళ్ళు,నిధులు,నియామకాలు అనే నినాదంతో ఏర్పడిన తెలంగాణ రాష్ట్రంలో 10ఏళ్ల కాలంలో ఉద్యోగ నోటిఫికేషన్లు వేయలేదు.ఊరిస్తూ.. ఊరిస్తూ.. చివరకు నోటిఫికేషన్లు వేయగా.. అవి వివిద కారణాల వల్ల వాయిదా పడ్డాయి.తీవ్ర నిరాశకు గురైన నిరుద్యోగులు ఆత్మహత్రులు చేసుకున్నారు.ఒక నిరుద్యోగి చనిపోతే ఆకుటుంబం పుట్టెడు దు:ఖంలో ఉండగా ఓదార్పు ఇవ్వాల్సిన ప్రభుత్వం.. శవాన్ని కుటుంబ సభ్యులకు అప్పగించడానికి ముప్పు తిప్పలు పెట్టింది. మరో నిరుద్యోగి ఆత్మహత్య చేసుకుంటే ఆమే వ్యక్తిత్వం దెబ్బ తీసేలా మాట్లాడింది బీఆర్ఎస్ ప్రభుత్వం. బర్రెలను కాస్తు రాష్ట్రంలో నిరుద్యోగ సమస్యలను కొల్లాపూర్‌కు చెందిన విద్యార్థిని.. ప్రజలకు "సెల్ఫి వీడియోను సామాజిక మాద్యమంలో పోస్టు చేసినందుకు ఆమెపై కేసు నమోదు చేశారు.తన బావ ప్రకటన స్వేచ్ఛను హరించినందుకు ఆగ్రహంతో "శిరిష అలియాస్ బర్రెలక్క' 2023 ఎన్నికల్లో స్వతంత్ర అభ్యర్థిగా నామినేషన్ వేడి ప్రజల్లోకి వెళ్ళింది.రాష్ట్ర వ్యాప్తంగా.. నిరుద్యోగుల్లో చైతన్యాన్ని రగిలించింది. ఈ విధంగా అణచివేత దోరణిని కేసీఆర్ అవలంభించడమే.. కాకుండా,ప్రజలకు ప్రశ్నించే హక్కులను,భావ ప్రకటన స్వేచ్ఛను హరింప చేశారు.2023 ఎన్నికల కొరకు ఆతృతతో ఎదురు చూపి సరైన గుణపాఠం చెప్పారు. ఇది బీఆర్ఎస్‌కు గుణపాఠమే కాదు.. ఇప్పుడు ఏర్పడిన ప్రభుత్వానికి హెచ్చరికగా భావించాలి. ఇక ఈ నాడు ఏర్పడిన రేవంత్ రెడ్డి.. ప్రభుత్వంలో స్వేచ్ఛ, సమానత్వం ప్రజాస్వామ్య పరిరక్షణ ప్రధాన అంశాలుగా ఉండాలని ఆశిద్దాం,ఆకాంక్షిద్ధాం.

**- కంకల.వెంకటేశ్వర్లు**
**ఆర్టీసీ కార్మికుడు**
**పెనుగొండ (9177853824)**

# వృద్ధాశ్రమంలో జర్నలిస్టు రాజు రెడ్డి జన్మదిన వేడుకలు





**- కేకు కట్‌చేసి శుభాకాంక్షలు తెలిపిన పలువురు జర్నలిస్టులు**

**కరీంనగర్, తిమ్మాపూర్ నవంబర్ 10 (అక్షరం న్యూస్):** తిమ్మాపూర్ మండలం గొల్లపల్లి గ్రామానికి చెందిన మానకొండూరు నియోజకవర్గం అమ్మ న్యూస్ జర్నలిస్టు కొమ్మెర రాజు రెడ్డి జన్మదిన సందర్భంగా ఆదివారం కరీంనగర్ లోని వీరబ్రహ్మేంద్రస్వామి వృద్ధాశ్రమంలో పండ్లు పంపిణీ చేశారు.ఈ సందర్భంగా రాజు రెడ్డి మాట్లాడుతూ ఇంతమంది సమక్షంలో జన్మదినం జరుపుకోవడం సంతోషకరంగా ఉందన్నారు. వృద్ధాశ్రమంలో పుట్టినరోజు జరుపుకున్న రాజు రెడ్డి ని పలువురు అభినందించారు.ఈ కార్యక్రమంలో ఆశ్రమ నిర్వాహకులు, పలువురు జర్నలిస్టులు పాల్గొన్నారు.

# చెదిరిపోని మార్క్ వేసిన ఎస్ఐ తిరుపతి

**- కేసముద్రంలో ఆయన చెరగని ముద్ర..**
**- ప్రజలకు ఫ్రెండ్లీ పోలిసింగ్‌ని పరిచయం చేసిన ఎస్ఐ తిరుపతి...**
**- ఆరోపణలు ఎరుగని అధికారిగా మంచి గుర్తింపు...**
**- అక్రమార్కుల గుండెల్లో గుబులు పుట్టించిన ఇన్‌స్పెక్టర్ ఆఫ్ పోలిస్...**
**- స్నేహానికి,ఆత్మీయతకు మంచి గుర్తింపును సాధించిన ఎస్ తిరుపతి...**
**- లా అండ్ ఆర్డర్ కాపాడడంలో తనకి ఎవరు సాటి..**




మహబూబాబాద్/కేసముద్రం/డిసెంబర్ 10/అక్షరం న్యూస్:-మండలంలో ఆయనంటే చెదరని ముద్ర వేశారు. ప్రజలందరిలో మంచి గుర్తింపును సాధించారు. ఆరోపణలు,విమర్శలు ఎదుర్కోని అధికారిగా నిలుస్తున్నారు.ప్రభుత్వ శాఖల్లో కొంతోగొప్ప మంచివాళ్లు ఉన్నారు అనడంలో ఆయన ఆదర్శంగా నిలుస్తున్నారు.మంచికి మారుపేరుగా.. అక్రమార్కుల గుండెల్లో గుబులు పుట్టించే అధికారిగా ఆయన నిలుస్తున్నారు.ఈయనే సబ్ ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలిస్ కోగిల తిరుపతి.కేసముద్రం ఎస్ఐగా పదవీబాధ్యతలు తీసుకున్న నాటి నుంచి విశేషసేవలు ప్రజలకు అందిస్తున్నారు.లాబీంగ్ మాఫియాను ఆమడదూరంలో ఉంచుతారాయన.చట్టానికి లోబడే పనులు చేస్తానంటూ తేల్చి చెప్తారు.ఎవరు ఏ స్థాయి వారైనా నిబంధనలకు లోబడి పని చేస్తానంటూ.. సుతిమెత్తగా చెప్పడంలో ఆయనకు ఆయనే సాటి. మహబూబాబాద్ జిల్లా కేసముద్రం ఎస్ఐ తిరుపతి ప్రజల్లో చెరగనిస్థానాన్ని సంపాదించారనడంలో అతిశయోక్తి లేదు.ఫ్రెండ్లీ పోలిసింగ్‌కు మండలంలో తనదైన మార్క్ ను వేసుకుంటున్నారు.అన్నివర్గాల ప్రజలతో కలివిడిగా మెదులుతూ.. అన్ని రకాల ప్రజా సంఘాల,రాజకీయ నాయకులతో సఖ్యతను పాటిస్తున్నారు.ఇవాళ్టి వరకు కేసముద్రంలో తనకు శత్రువునంటూ ఎరుగలేదు ఎస్ఐ తిరుపతి.ఉద్యోగం పట్ల భక్తి శ్రద్ధలతో పనిచేసే ఏకైక అధికారి అనడంలో ఆయనకు ఆయనే సాటి...

**- విద్యార్థులకు ఆదర్శం ఆయన జీవితం:**

హనుమకొండ జిల్లా శాయంపేట,పెద్దకొడెపాక గ్రామం వీరి స్వస్థలం.కటిక పేదరికాన్ని అనుభవించారు. ఉన్నత విద్యను చదువుకున్న ఈయన.. ప్రభుత్వ ఉద్యోగంలో స్థిరపడి కుటుంబ పేదరికాన్ని రూపుమాపేందుకు పేరుకుపోయిన పేదరికాన్ని రూపుమాపాలి అనుకున్నారు.అదే లక్ష్యంతో కష్టపడి చదివిన తిరుపతి.. ప్రభుత్వ ఉద్యోగాన్ని సాధించారు. ప్రభుత్వ ఉపాధ్యాయులుగా.. గొల్లబుద్ధారంలో ఆయన విధులు నిర్వహించారు.అనుకున్న ఉద్యోగాన్ని సాధించినా మదిలో ఏదో కలత చెందేవారు. సమాజానికి సేవ చేయాలనే తపన ఆయనలో నిత్యం వెంటాడుతూ ఉండేది.పేద ప్రజలకు జరుగుతున్న అన్యాయాలను సహించని ఈయన.. పోలీస్ శాఖలో ఉద్యోగం సంపాదించాలని నిర్ణయించుకున్నాడు.అదే లక్ష్యంతో.. పోలీస్ శాఖలో ఉద్యోగిగా ఎంపికయ్యారు తిరుపతి.కేసముద్రం మండలానికి సెకండ్ ఎస్ఐగా వచ్చిన ఈయన.. అనతికాలంలోనే.. ఎస్ఐగా పదోన్నతి పొందారు.

**- ఎస్ఐగా తిరుపతి కేసముద్రంలో మార్క్:**

కేసముద్రం మండలం ఎస్ఐగా పదొన్నతి పొందిన తిరుపతి.. మండలంలోని అన్ని వర్గాల ప్రజలకు.. సేవలు అందిస్తున్నారు.పేద కుటుంబాలు అక్రమార్కుల అన్యాయాలు భరించలేక ఎస్ఐ చెంతకు వచ్చిన వారికి అండగా నిలుస్తున్నారు. అవసరమైతే.. ఆపన్న హస్తం అందిస్తున్నాడు.తన వృత్తి ధర్మంలో సాధ్యమైనంత వరకు ఆయన సేవలు అందిస్తున్నారు.పేద బిడ్డలకు సాయం అందిస్తున్నాడు.ఇటీవలి కాలంలో.. అకాల వర్షాలకు ఇబ్బందులు పడిన అనేక కుటుంబాలకు ఆయన ఆసరగా నిలిచారు.వరదల్లో చిక్కుకొని.. ఇంట్లో ఉన్న కుటుంబాలను.. తన ప్రాణాలు లెక్కచేయకుండా కాపాడిన సహాయశీలి వ్యక్తిత్వం ఎస్ఐ తిరుపతికి సొంతం.ఆపదలో ఉన్నవారికి ఆపద్బాంధవుడిగా నిలుస్తున్నారు.ఇలాంటి అధికారులు సమాజంలో ఉండటం అరుదు...

**- అన్యాయాలపై ఉక్కుపాదం:**

మంచికి మంచిగానే ఉంటారు.అక్రమాల పట్ల ఆయన చట్టబద్ధంగా వ్యవహరిస్తారు.లాబీయింగ్ అసలు తావే ఇవ్వరని పేరుంది.చట్టాలను అతిక్రమించే వారి పట్ల.. కఠినంగా వ్యవహరిస్తారు.ఇటీవలి కాలంలో.. ఎలక్షన్ కోడ్‌లో కేసముద్రం పరిధిలో క్రియాశీలకంగా వ్యవహరించారు.ఎన్నికల నియామవలిని ఉల్లంఘించిన వారిపై కఠిన చర్యలు తీసుకుని.. అక్రమ నగదును నిలువరించారు.ఓటర్లను ప్రభావితం చేసే ఏ కార్యకలాపాన్నైనా.. ఉక్కుపాదంతో అణచివేశారు.బడా నాయకుల నుంచి ఒత్తిడి వచ్చినా.. ఈసీ రూల్స్‌ని తూచా తప్పకుండా అమలు చేసి.. ఉన్నతాధికారుల మన్ననలు పొందారు. మండల పరిధిలో.. అక్రమ బెల్లం రవాణా,నాటు సారాయి తయారు నివారణలో ముఖ్యభూమిక పోషించారు.గ్రామీణ ప్రాంతాల్లో అనేకమంది నాటు సారాయికి అలవాటు పడి.. అనారోగ్యభారిన పడుతున్న కుటుంబాలను చూసి చలించిపోయిన ఎస్ఐ తిరుపతి.. మండల పరిధిలోని అనేక గ్రామాల్లో సాధ్యమైనంత వరకు నాటు సారాపై ఉక్కుపాదం మోపారు.బీద ప్రజల ప్రశంసలు అందుకున్నారు.తమ పై అధికారుల ఆదేశాల మేరకు లా అండ్ ఆర్డర్ ను కాపాడడంలో తనకి ఎవరు సాటి అనే రీతిలో పనిచేస్తున్నారు.

ఇక రాజకీయ పలుకుబడి ఉండి పొలిటికల్ పవర్ చూపించే వారిపట్ల కూడా తనదైన శైలిలో వారికి సమాధానం ఇస్తున్నారు తిరుపతి.ఈయన సేవలను చూసిన ఉన్నతాధికారులు... తిరుపతిని అభినందిస్తున్నారు.భూ వివాదాలతో స్టేషన్ మెట్లు ఎక్కిన వారిని కేసుల వరకు వెళ్లకుండానే రాజీలు చేసుకోలని కౌన్సిలింగ్ ఇచ్చి సయోధ్య కుదురుస్తున్నారు.మండల పరిధిలో.. రాజకీయ నాయకుల మన్ననలు పొందుతున్నారు.

**- సామాజిక సేవలో ఎస్ఐ తిరుపతి:**

కేసముద్రం పరిధిలో ఎస్ఐ తిరుపతి సామాజిక సేవలో పయనిస్తున్నారు.వేసవిలో ప్రజల దాహార్తిని తీర్చేందుకు చలివేంద్రాలు ఏర్పాటు చేయడం చేస్తున్నారు.యువజన సంఘాలతో స్నేహభావంతో ఉండి.. వారిని సామాజిక సేవవైపు పయనించేలా చేస్తున్నారు.గ్రామాల్లో యువత సామాజిక సేవలు చేసేందుకు ప్రోత్సాహం ఇస్తున్నారు.అనేక స్వచ్ఛంద సేవలతో కలిసి.. నిరుపేదలకు చలికాలంలో.. దుప్పట్లు అందజేశారు.పేద విద్యార్థులకు చేయూతనివ్వడంలో కూడా ఆయన ముందు ఉన్నారు.ఈ విధంగా సామాజిక సేవలో ఎస్ఐ తిరుపతి గ్రాండ్ మార్క్‌ను పొందారు...

# గోదావరినది ఒడ్డున డంప్ యార్డ్‌తో నిండిపోయిన చెత్త



**- వాసనతో ఇబ్బందులు ఎదుర్కొంటున్న ప్రజలు..**
**- 72 రోజుల మాత్రమే ఉన్న సమ్మక్క సారలమ్మ జాతర**
**- చెత్త తొలగించకపోతే భక్తుల ప్రాణాలకు ముప్పు.**
**- ఫైట్ ఫర్ బెటర్ సొసైటీ నేత మద్దెల దినేష్.**

**గోదావరిఖని ప్రతినిధి/పెద్దపల్లి/డిసెంబర్ 10/అక్షరం న్యూస్:** గోదావరి నది ఒడ్డున చెత్త గుట్టల్లగా ఏర్పడి ప్రజల ప్రాణాలకు హాని కలుగుతుందని,ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని ఫైట్ ఫర్ బెటర్ సొసైటీ నాయకులు మద్దెల దినేష్ పేర్కొన్నారు.

మద్దెల దినేష్ మాట్లాడుతూ రామగుండం నగరపాలక సంస్థలోని 50 డివిజన్లో సుమారు 3 లక్షల నుండి 4 లక్షల వరకు జనాభా ఉన్నప్పటికీ 93 చదరపు కిలోమీటర్ల విస్తీర్ణం కలిగిన నగరపాలక సంస్థలో రోజుకు 115 మెట్రిక్ టన్నుల చెత్త సేకరణ జరుగుతుందన్నారు.అయితే నగరంలోని చెత్తను గోదావరినది ఒడ్డున తీసుకెళ్లి డంపింగ్ చేస్తున్నారని దీనివల్ల ప్రజలు తీవ్ర ఇబ్బందులు,ఎదుర్కొంటూ, అనారోగ్యానికి గురవుతున్నరని ఆవేదన చెందుతూ కార్పొరేషన్ అధికారుల తీరుపై మద్దెల దినేష్ ఆగ్రహం వ్యక్తం చేశారు.ఈ ప్రాంతంలో చెత్త పోసేందుకు డంపింగ్ యార్డ్ కూడా రామగుండం నగరపాలక సంస్థ లో లేకపోవడం విడ్డూరంగా ఉందని,తాత్కాలికంగా గోదావరి నది ఒడ్డున చెత్తను డంపు చేస్తున్నారన్నారు. దాని వల్ల ఆ ప్రాంతమంతా పూర్తిగా అపరిశుభ్రంగా మారిందన్నారు.

గోదావరి నది ఒడ్డున పోస్తున్న చెత్త మొత్తం అక్కడే కాలుస్తుండడంతో కాలుష్యం పెరిగి పొగ,దుర్వాసనతో ,విషవాయువులు బయటకు రావడంతో ప్రజల ప్రాణా లకు ప్రమాదం జరుగుతుందన్నారు.అదే విధంగా భారీ వర్షాలు వరదలు వచ్చినప్పుడు చెత్త మొత్తం గోదావరి లో కలిసి నీరు మరింత కలుషితం అవుతుందన్నారు.

చెత్త డంపింగ్ యార్డ్ కోసం ప్రభుత్వ రంగసంస్థల చేతు ల్లో వేల ఎకరాల భూమి ఉన్న కనీసం పది ఎకరాల భూమి కూడా ఇచ్చేందుకు సింగరేణితో సహా ఇతర సంస్థలు ఏవి కూడా ముందుకు రాకపోవడం బాధాకరమని వారు ఆవేదన వ్యక్తం చేశారు.ఇంకో 72 రోజుల్లో సమ్మక్క సారలమ్మ జాతర ఉన్నప్పటికీ చెత్త ను తొలగించడంలో రామగుండం నగర పాలక సంస్థ ఎలాంటి ప్రయిత్నాలు చేయకపోవడం విడ్డూరంగా ఉందని,అది అలానే ఉంటే జాతరకు వచ్చే భక్తుల ప్రాణాలకు ముప్పు కలుగుతుందని ఆవేదన వ్యక్తం చేశారు.విశాలమైన డంపింగ్ యార్డ్ కోసం సర్వే చేసి ఈ ప్రాంత శివారులో ఏర్పాటు చేయాలని నగరపాలక సంస్థ,సింగరేణి అధికారులను డిమాండ్ చేశారు. ఇప్పటికైనా సింగరేణి యాజమాన్యం,రామగుండం నగర పాలక సంస్థ పరిధిలో ఖాళీ స్థలాన్ని చెత్త కోసం డంప్ యార్డ్ కొరకు పరిశీలించి నగర శివారులో ఏర్పాటు చేయాలని ఎఫ్.ఎఫ్.బి.ఎస్ నేత దినేష్ డిమాండ్ చేశారు.



## తెలంగాణలో ఉద్యమ కేసులు ఎత్తివేయాలి..

**- పిడిఎస్ యు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి నామల ఆజాద్**




**ఖమ్మం/ తల్లాడ డిసెంబర్ 10 (అక్షరంన్యూస్):** తెలంగాణ రాష్ట్రంలో ప్రజా సమస్యలపై పోరాడుతున్న తరంలో 2014 నుండి 2023 వరకు ప్రభుత్వం అక్రమంగా మోపిన ఉద్యమ కేసులను ఎత్తివేయాలని పిడి ఎస్ యు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి నామాల ఆజాద్ డిమాండ్ చేశారు. ఖమ్మం నగరంలోని స్థానిక రామ నరసయ్య విజ్ఞాన కేంద్రంలో జరిగిన పిడి ఎస్ యు డివిజన్ ఆఫీస్ బేరర్ సమావేశంలో వారు ముఖ్య వక్తగా పాల్గొని మాట్లాడారు. కెసిఆర్ ప్రభుత్వం ప్రజా సమస్యలు పరిష్కరించకుండా ప్రజా సమస్యలు పరిష్కరించాలని కోరేటువంటి క్రమంలో ఇంద్ర పార్క్ లో ధర్నా చౌక్ ఎత్తివేయడం లాంటి ఘటనలపై ప్రజా ఉద్యమం చేయగా అక్రమ కేసులు నమోదు చేయడం జరిగింది. ఇంటర్ విద్యార్థుల మార్కుల అవకతవకలపై న్యాయం చేయాలని కోరిన విద్యార్థులపై నిర్బంధం విధించి కుట్ర కేసులను నమోదు చేసి జైలు పాలు చేసినటువంటి ఘటనలు మనం చూసాము. టీఎస్పీఎస్సీ అవకతవకలకు పాల్పడి అక్రమాలు చేసిన వారిపై చర్యలు తీసుకొని నిరుద్యోగులకు న్యాయం చేయాలని కోరిన విద్యార్థి నిరుద్యోగులపై ప్రభుత్వం అక్రమ కేసులు నమోదు చేయడం జరిగింది. టిఆర్ఎస్ ప్రభుత్వం ఎన్నికల్లో ఇచ్చిన హామీలను అమలు చేయాలని డిమాండ్ చేస్తూ పి డి ఎస్ యు చేసిన ఉద్యమాలలో అనేక కుట్ర కేసులు నమోదు చేసి నిర్బంధించడం జరిగింది. ఇలా అనేక ఉద్యమాలలో చేసినటువంటి ప్రజా ఉద్యమకారులపై విద్యార్థి సంఘాల నాయకులపై నిరుద్యోగులపై కేసీఆర్ ప్రభుత్వం విధించినటువంటి అక్రమ కేసులు అన్నిటిని సీఎం రేవంత్ రెడ్డి గారు వెంటనే ఎత్తివేయాలని వారు కోరారు. తెలంగాణ ఉద్యమ తరహాలో కెసిఆర్ అవినీతి, అరాచకాలపై ప్రజా వ్యతిరేక విధానాలపై ఉద్యమాలు చేసిన ప్రజాసంఘాల, ప్రజా ఉద్యమ నాయకులు, విద్యార్థి సంఘాల నాయకులపై మోపినటువంటి కుట్రపూరిత కేసులను ఎత్తివేసే దిశగా కాంగ్రెస్ ప్రభుత్వం చొరవ చూపాలని వారు కోరారు.

ఈ సమావేశంలో డివిజన్ అధ్యక్ష కార్యదర్శులు సతీష్, లక్ష్మణ్, సహాయ కార్యదర్శి కరుణ్, ఉపాధ్యక్షులు వినయ్ తదితరులు పాల్గొన్నారు.

## 7 వ ఏలైతే ఉమెన్ స్టేట్ బాక్సింగ్ ఛాంపియన్ తెలంగాణ 2023




**రంగారెడ్డి / రాజేంద్రనగర్ / గండిపేట్ / డిసెంబర్ 10/ అక్షరం న్యూస్ :**

క్రీడలు మనిషిలో ఉత్సాహాన్ని తీసుకువస్తాయని బీవీఆర్ ఇన్‌ఫ్రా డెవలెపర్స్, నవభారత్ ప్రెసిడెంట్ బి.వినయ్ తెలిపారు. 7 వ ఏలైతే ఉమెన్ స్టేట్ బాక్సింగ్ ఛాంపియన్ తెలంగాణ 2023 షేక్ పేట్ బాక్సింగ్ క్లబ్ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా బీవీఆర్ ఇన్‌ఫ్రా డెవలెపర్స్, నవభారత్ ప్రెసిడెంట్ బి.వినయ్, వనిత, ఇండియన్ రైల్వే బోర్డ్ మెంబర్ ఉమారాణి, వైస్ వైస్ చైర్మన్ కె నరేందర్ రెడ్డి, మాజీ ఎంపీటీసీ రాఘవ రెడ్డి, తెలంగాణ బాక్సింగ్ అధ్యక్షులు సి బాబురావు, తెలంగాణ ఒలంపిక్ ట్రెజరర్ మహేష్, తెలంగాణ బాక్సింగ్ సెక్రటరీరవీందర్, బీడీ మన్మోహన్, ఎల్లయ్య,లక్ష్మణ్, వరల్డ్ ఛాంపియన్ నికత్ జరిన్ తండ్రి జమ్మీల్, బీజేపీ హైదరాబాద్ పార్లమెంట్ ఇంచార్జ్ ఇంద్రసేనా రెడ్డి, షైక్పేట్ బాక్సింగ్ క్లబ్ కోచ్ వినేష్ బాబు, శివకుమార్, సన్నీ, శశాంక్, లోకేష్, రఘువీర్, కోచ్ లు క్రీడాకారులు తదితరులు పాల్గొన్నారు. విజేతలుగా నిలిచిన వారు డిసెంబర్ 20 నుంచి27 వరకు ఉత్తర ప్రదేశ్ నోయిడాలో జాతీయ బాక్సింగ్ ఛాంపియన్షిప్ లో పాల్గొంటారని నిర్వాహకులు తెలిపారు.

# నేటితో ముగియనున్న గ్రామ దేవతల పూజా కార్యక్రమాలు

**- ఏదుల్లాపూర్ సర్పంచ్ కీర్తన హనుమంతరావు**
**- శివంపేట్ మండల ఎంపీపీ కల్లూరి హరికృష్ణ**

**మెదక్ బ్యూరో/ శివ్వంపేట/ డిసెంబర్10(అక్షరం న్యూస్):** శివ్వంపేట మండలం,ఏదుల్లాపుర్ గ్రామంలో ఆదివారం రోజున బొడ్రాయి పండగ కార్యక్రమంలో భాగంగా గావు గౌరంగం,మరియు రంగప్రవేశం ద్వారా జోగిని భవిష్యవాణి చెప్పడం జరిగింది. సోమవారం రోజున అమ్మవారి బోనాలతో ముగింపు కార్యక్రమం ఉంటుంది.కావున గ్రామ ప్రజలందరూ, అమ్మవారికి బోనాలు సమర్పించుకొని, మొక్కులు చెల్లించుకొని, గ్రామాన్ని,గ్రామ ప్రజలను, పిల్లాపాపలను చల్లగా చూడాలని, సంతోషాలతో అమ్మవారి దీవెనలతో పాడిపంటలతో ఏదుల్లాపూర్



గ్రామం దినదినా అభివృద్ధి చెందాలని కోరుకుంటున్న గ్రామ సర్పంచ్ కీర్తన హనుమంతరావు, టిఆర్ఎస్ సీనియర్ నాయకులు మహేందర్ రెడ్డి , బిఆర్ఎస్ యూత్ యువ నాయకుడు అప్పల మహేష్ పటేల్ ,హ్యాపీ బర్త్డే ఎదులాపూర్ గ్రామ ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.